ఉ. [illegible] వేమఱు నల్పుఁగ; బాసవాల్దొరల్
[illegible] మలయుద్ధగఁ బల్కుచునుండఁ; బల్కుప్రో
[illegible] ముజ్జ్వలరయము చుండెడు వేల్పుపెద్దమ
[illegible] కలని వుతమిక్కుటమైనమక్కువన్.

సీ. [illegible] బ్రహ్మకడిదిగజాతిచిన్నా జిమూఁపునఁజిందులాడ
[illegible] చుక్క చెమరుచిత్తడిబొట్లుగ్రమ్మిమిక్కుటముగాఁ జెమ్మగిల్లఁ
[illegible] తేఁటులబారు చొక్కంపుఁబాటపసుతుఁ నొసఁగ
[illegible] చేతఁ జెంగల్వక్రొంబూవురంగులీనఁ
[illegible] తెలికొలిచియుండ, గొప్పతెలివమ్మిగద్దెపైఁగొలువుసలుపు
[illegible] నిలిచితేనె, లొలుకుపలుకుల నొసఁగూర్చియోముగాత.

ఉ. [illegible] మైనబత్తిమదినెక్కొనమ్రొక్కులొనర్తునాదుబల్
[illegible] జేయ వెనకయ్యకు; వేనుఁగుమోముసామికిన్;
[illegible] మెక్కెడు మేటిజియ్యకున్;
[illegible] కఁగన్నయనుంగుకుఱ్ఱకున్.

సీ. [illegible] కలిగించె మేతాలుపుల నెవండు
[illegible] మేటిపీటికిసాటిగాపీఁడుగావించినప్రోడయెవఁడు
[illegible] వేల్పురాగద్దెనిలిపిన జోగియెవఁడు
[illegible] చిన్నికుఱ్ఱతోడఁ గంటూనినకడిందిదంటయెవ్వఁ
[illegible] ప్రటింపగత్తెఁ, దికమకపడంగసీసుఁదట్టె నెవ్వఁ
[illegible] సామియైనవాఁడు, పాఱునకుఁగేలుమోడ్చి పబత్తిమిగుల.

గీ. [illegible] కొలపుఁబాల, వెల్లికినినిండు నెలయయి వెలయువాని
[illegible] వాని, వ్యాసమూర్తులబత్తినివ్వటిలమదిని.

సీ. [illegible] వెగటార్చిబ్రతికెఁగుచేలునిపగిదినెవఁడు
[illegible] పాలేటికినిండుచందురుమాడ్కి నెగడెనెవఁడు
[illegible] కాలంతనికృంబువిడువకమనుగడఁగడపెనెవఁడు
[illegible] పొల్కి జగమనియన్నింటిఁదెగడెనెవఁడు
[illegible] మిగులఁ, బున్నియపుఁబట్టులనెప్రొద్దుపుచ్చెనెవ్వఁ
[illegible] నెలమిమీఱ. 1(

సీ. తలఁపనారఁ జోతిపక్క నేయమ్మకు నెనరైన చెలులబ్బరీలువునను
నేలనేడియదక్కఁ జాలిమి నేపూవుబోణికిఁ గొమ్మలుపురుడుగారు
వలమురితాలుపుచెలిదక్కఁ గలిమి నేకలికికిసరిగారుగరితలెల్లఁ
దిగకంటిచెలిపక్క దిట్టతనాన నేయింతికివాల్గంటులీడుగారు
బంతితేరులదొరపట్టి పడఁతిపక్క, గొనవగములకు సైరించుగొనమునందు
సాటిగారే వెలంతకుబోటులెల్ల, నట్టినుఁగన్నతల్లి వేంకమఁపలంతు. 11

క. తొలుతం జేజేబాసను, వెలయించియసంబుగన్న విన్నాణులకున్
గలుఁగుంబుట్టుగుదొరకుం, బులుపుట్టుగుతబిసికెలమిఁ మ్రొక్కులొనర్తున్. 12

గీ. మున్ను నన్నయఁ గొండాడి మోడ్తుఁ గేలు, సోమయాజికి నాచనసోమునకును
జొక్కమగు తెల్గునకుఁ ద్రోవచూపిమిగుల, గొప్పఁగాంచినకబ్బంపుఁగూర్పరులకు. 13

గీ. కాళిదాసంతసుగుడికిఁ గలవుతప్పు, లనఁగనాబోటికొదవుటయబ్బురంబె
కాంచి నెరసులఁ బరియాచకంబుమాని, దిద్దమిము వేఁడుకొనుచుండుఁ బెద్దలార! 14

వ. ఇట్లెల్లవేలుపులకు నుల్లంబున మొల్లంబగుబత్తి వెల్లివిరియం బైవారంబులు గావించి, కొ
లపుసాములం దెలిసి, యొజ్జలహజ్జదోయికి జోహారువులొనర్చి, తలిదండ్రులకెరఁగి,
పేరుమోసినకబ్బంపుఁ గూరుపరుల వేలువేలఁ బేరుకొని. యీలువుగలవాలుగంటు
లలో మేలుబంతియనం గ్రాలు నెకప్రోయాలి పెండిలికత నచ్చతెనుఁగున నుడువం
గడంగు నదనున. 15

సీ, మొలను బెబ్బులితోలు తలను వేలుపుజాలు కొమరారుబలు వెండికొండప్రోలు
పాపరామెడనూలు పనిత్రిప్పుతోలిచూలు చిన్నజింక చేఁ జెలఁగుకేలు
గెలుపునుగొనఁజాలుగిత్త వార్వపుడాలు వలకేలమున్మొనల్వాఁడివాలు
చందమామను బోలుచక్కని మైడాలు కోరి మేన్సగపాలు గొనినయాలు
గలుగునెఱవేల్పు గాటంపుఁగనికరమున, నాదుపొత్తంబు తనకప్పనంబొనర్ప
మదియొదవఁజేసెఁ బెఱపులుమానిసిగమి, "నయ్య! మీపున్నె" మనిచేరియడుగకుండ

షష్ఠ్యంతములు.

క. మిక్కుటమగునక్కటికము, నెక్కొనన బ్బాసవాలునిసుఁగునకుసుబుల్
గ్రక్కున నొసంగిజమునిం, జక్కాడియసంబుగన్న జగములదొరకున్. 17

క. ఎనలేనిబత్తి వెలయఁగఁ, గనుదమ్ముల, బూజసేయగాటపు నెయ్యం
బునఁ జుట్టువాలుసిరిచెలి, చెనిమిటికినొసంగినట్టి పెనువేల్పునకున్. 18

క. చిఱుతొండఁడుతనయునిఁగుఱ్ఱా, మఱుతలఁదెగఁదునిమిబత్తిమదినివ్వటిలన్
వఱగంగూరగనిడఁగని, కఱమడరఁగఁబొట్టిమెసఁగి కాచినదొరకున్. 19

క. తిఱకొటికలరాకాసులఁ, దెగటార్చిచిటికలోనఁదెఱగంటిగమిన్
వగఁదేలిచికాపాడిన, జగజెట్టికిఁగొండవీటిజంగంబునకున్. 20

క. విన్ద్రిమ్మరికూటువఁదాఁ, బెనుమేటినటంచుఁబొంగువేలుపుపెద్దన్
గనలుచఁగనఁగానితలఁదుని, మిఱజియ్యకుబత్తులకునుమేలిడుదొరకున్. 21

వ. ముమ్మరమ్మగుబత్తి నెమ్మదినెక్కొనఁ బెక్కులు మ్రొక్కులొనరించి యయ్యక్క
టికపుంగవియగు ముక్కంటికప్పనంబుగ, నతనికనికరంబు పెంపున నాయొనర్పం
బూనిన కళావతిపెండ్లికత తెఱంగొట్టెదనిన. 22

సీ. మేడలమగజాలమెగపురాయనిగాంచివెలిగొడుబీతుచేవెనుకకొదుగఁ
జిల్వచెల్వలగస్తఁజేరితానములాడువీటిబోటులతోడవియ్యమందఁ
దెలిచానకల్మితోయ్యలియునేస్తముగూడిమాటికినింటింటమసలుచుండఁ
బూఁదేనెకాలువల్ పొలములజాల్వాఱిముక్కారుపంటలఁబొదలఁజేయఁ
జిగురుకొమ్మైనఁజేఁగనుజెందిపొదల, మిక్కుటపుఁజక్కఁదనములకిక్కయగుచుఁ
బొలుపుతెచ్చుచుగుజరాతిపుడమికెల్ల, వెలయుసౌరాష్ట్రమనఁగనువీడొకండు. 23

గీ. కోటకొమ్మలఁజెక్కినగొప్పగొప్ప, మానికంబులజిగులచేమాపులెట్టి
యిరులుగ్రమ్మినదివియలసరకుగొనక, వీటఁజెరలాడుదురులెంకగూటువాగిని, 24

గీ. ప్రోలిమేడలయొప్పును; బాడవుచెలుల, చక్కఁదనమునుగనికలచందమెల్ల
నడుమదొరఁకొన్నమెకవేయినోళ్ళగలుగు, పాపఁడేఁడనువాదడఁబడకయున్నె.

చ. తనసరిచేసికంటియును; దామరకంటియుఁబూజలందుటన్
దనకుఁగొఱంతయౌట నెవఁదామరచూలికడిందికొండలం
బునుబడినేలవేలుపులపొల్పునుదాలిచియెల్లవారిచే
ననయముఁబూజఁగాంచెననచ్చటిపాఱులువొల్తురెంతయున్. 26

చ. చెడుగుగయాళిరక్కసులఁ జెండుచునుండుటఁదొంటిబాములన్
బుడమినిరాచబోగములఁబొందుటకుండతిలేక వెన్నుఁడిం
పడరఁగఁజక్కరూపులయియక్కటికంగలరాచగీములం
బొడమిసుగంబులొందెననఁబొల్తురునాడెపురాచకందువుల్. 27

చ. చిలువల పేరులుం; బునుక ; చిచ్చఱకన్నును ; దువ్వితోలు; పు
వ్విలు దొరబూనిపీడితన పేరటికంబునుబాఱఁదోలఁడే

మలవిలుకాఁడు లిఖ్చి దొరమాని; తిరంబుగ మాకు నేస్తుఁడై
పాలిచిన నంచుఁ బల్కుదురు ప్రోలఁ దలిర్చెడు మేటికోమటుల్. 28

గీ. ఇండ్లఁ దఱుగని యొడమి పెంపెసఁగుచుండఁ, బాఁడి పంటల నేవంక నీడు లేక
నేల జేజేల పైబత్తి గిలుకొలిపి, కరము వెలయుదు రప్పీటఁ గమ్మతీండ్రు. 29

సీ. పులిమీసములనైన బలిమి మైఁ గైకొనియు మ్యాలలూఁగెడు నుదుటుఁదనము
ఆముకేనిక కొమ్ములైనఁ జేకొని నేలఁ బడఁ ద్రోయఁ జాలిన బంటుఁదనము
సింగంపు జడలైనఁ జేఁబట్టి తెగువచేఁ దిగలాగ నోపిన దిట్టఁదనము
చిలువకోఱలనైనఁ జిటికలో బెఱుకంగఁ జాలిన సరిలేని జాణతనము
గలిగి కడు బెట్టిదంబగు కయ్యములను, వెన్నుఁ గాన్పింప కెంతయు వెక్కసంపు
మొక్కలంబునుఁ జూపుచుఁ బోరునట్టి, పోటుబంటులు వాలుదు రాప్రోలియందు. 30

గీ. విరులతూపులుఁ; జెఱకువిల్ విడిచి మరుఁడు, ప్రోలి మేడల నెయ్యాడు పూవుబోఁడ్ల
బొమలు విల్లుగఁ; గనులు తూపులుగఁ దాల్చి, మేటివిలుకాఁడనంగను మెప్పుగాంచు.

గీ. మొలఁగ మెప్పొందివచ్చిన మలలనంగఁ, బుడమి మీఁదను వాలిన మొగులులనఁగఁ
బగటిదొరదోఁచ బెగడొంది పాఱుతెంచు, చీఁకటులనంగ నెనుఁగుల్ చెలఁగు వీట.

చ. నడకల లేడి రౌతు దొర నానగొనంగ నొనర్చి; సింగమున్
గడు నడకించి యెల్లునఁ; జోకాటపు దాఁటునఁ బ్రొద్దు చట్టుఁ గే
రడములు పల్కి; ఒల్పిడుగు రచ్చలఁ బెట్టి కడించి తెంపుచే;
నడరును గుఱ్ఱపుం గొదమ లచ్చటి లెక్కకు మిక్కుటంబులై. 33

సీ. పూవింటి దొరపాత్తమునఁ గ్రాలు కందువల్ పులుకాసి పులుఁగు లింపుగను నొడువ
గమగమ వలచు చొక్కపుఁదావి వెదజల్లు పుప్పొళ్లు తిప్పలొప్పఁగఁ జెలంగఁ
దుమ్మెదల్ తేనె కుత్తుకబంటిగాఁ ద్రావి రొదసల్పి దెరువర్ల మనలుగలఁపఁ
జిగురు పేసంబు మచ్చికఁ గ్రోలి కెంపు కంటులు జానుగులకు విందులు పొనర్పఁ
జెలువు మీఱిన చీఁకటి చెట్లఁ గాంచి, మొగులులని నట్టువము నెమ్మి తెగలొనర్పఁ
బూలవిలుదొర చిలుకుల సాలయనఁగఁ, బూవుతోఁటలు పొలుచు నా ప్రోలియందు. 34

సీ. విరజాజి గుత్తులు వేమాఱు కదలించి దొరలేని తావులు దొంగిలించి
సిరమైన నెత్తమ్మి విరులమీఁదను వాలి బలుతుమ్మెదల దిమ్ముఁ బాఱఁదోలి
కన్నె గేదఁగిపూవు గములపైనొగిఁ జేరి విరిపొడులందంద విజ్జరాల్చి
కమ్మపూఁదేనె వంకల పొంకమును గాంచి కడు వేడ్క మైజలకంబులాడి

మేలిమికడానిమేడల మెలఁగునాలు, మగలమేనులనలరుచెమ్మటలడంగఁ
జేయుచనయంబుఁ బ్రోలినిబాయకుండుఁ, జలువలకు నెలవగుకరువలినిసుంగు. 35

గీ. అక్కోటికి నేలు రాజవాహనుఁడనంగఁ, దనరునెకిమీఁదుపజలనందఱనువనదు
బంధుగులయట్లు కాంచుచుఁ బలువగముల, వెదకికడతేర్చుచును బాడివీడకుండ. 36

సీ. తనవాలుఁ గేలు వరాయనికిమారుకయుసుర్గంపంపుములమీఁది గాలిగాఁగఁ
దన మేటికీర్తితతలిరుబోణికి నాల్గుదిజగంబులు నాటపట్లుగాఁగఁ
దన తేజు వేఁడి వేల్పునకు జగంబెల్లగొనబైన తమ్మిలకొలనుగాఁగఁ
దన సోయగపుఁ గాలమునకుంగునఁ జెలంగు వాలుగంటులమదుల్ విూలుగాఁగఁ
దనరుచాగంపుఁ జెన్నిటిదారకల్ల, కడలికొండొక చిఱుచాటిపడియగాఁగఁ
బుడమినలుపాజ్జలను బాడివిడువకుండ, నేలుచుండెనుమందికినింపుదొడర. 37

సీ. తనమాటజవదాటక నయంబుఁ దనసాటివారలందఱును బరాబరులు సలుప
బలితంపుఁ బులినైనఁ బులిపులియొనరింపఁగల లెంకకూటువగొలుచుచుండ
మానిసిరూపూనిమమ్మేడఁ బొడమినకరి వేల్పు వనిపజల్ గడనసేయఁ
బగగొన్నవారైనఁ బలుమాఱుతనగొనంబుల నెంచి నోరారఁ బొగడుచుండ
నాడితప్పక; పాడినివీడకెట్టి, సెరగుపారసిననరయుమఁజిన్నపెద్ద
యంతరువెఱింగిరాజవాహనుఁడు పుడమి, నేలుఁదగవరులెల్లఁ బురేయనంగ. 38

సీ. తామరపూఁజాలితలిరాకుబోడిక్రొవ్వెదఁ గోడిగంబాడివిప్పివైచి
పులుఁగురారౌతుగాదిలియన్న మొలఁదాల్చుచీరచెఱంగును జించివైచి
వినుద్రిమ్మరులమ్రాఁకులను గ్రాలుపెనుపండ్లగొలలన్నియును నేలఁగూల్చివైచి
కిత్తికన్ జగజెట్టికత్తికంగొమరారునీలిడాల్ పరికించి మేలమాడి
నిండుజాబిలిగుండియల్ పిండిచేసి, పలుకువెలఁదుకచెలువునిపనఁటిగముల
నలముకొనియెను రాజవాహనునియసవు, వెన్నెలలుమిక్కుటంబగువన్నెమీఱి. 39

క. లీలావతియనియెడునిల్లాలొక్కతె గలదు తేనికాబిడముగనిన్
వేలుపువలెఁ దిలకించుచు, నీలువునందనకుఁ బుడమినెనలేకలరున్. 40

సీ. మగనిమాటకుమాఱుమాటాడియెఱుఁగదు నొచ్చిననోరనుడువదొకటి
తిలకించుఁదోఁబుట్టువులమాడ్కి నొరులను గాపాడునవదలఁగనికరమునఁ
బొలియింపఁజాలదుచలిచీమనేనియు నందఱుఁదనవారెయట్లసాఁకు
దురుసుపల్కులుఁ బల్కుతుదకురానీయదు కలనేనిపలుకదుకల్లమాట

సలుపునడిగంబు పెద్దవారలనుగన్న, విడువఁబడుఁకువసాన నెయ్యోషలనైనఁ
గొండెకత్తెలఁజేర్పనుదంప నెపుడు, చెలువకెనయైన క్రొత్తడిగలజెప్పుడమి. 41

సీ. పాలఁతితాల్మికి నేలపువ్వారుబోణియు బాపురే! యనివింతపడిపొగడఁగఁ
గలికియీాలువునకుగట్టు రాపట్టియునరసే! పురే! బళే! యనుచు నెన్నఁ
బసఁతిచక్కఁదనంబుఁబరికించియించువిల్ దొరసానిమదినిదుందుడుకుచెందఁ
బ్రోయాలియీాగి పెంపునకుఁజాగపుఁజెట్టు వెగ్గలంబగునాన వెల్లఁబాఱఁ
బుడమిఁబోడమినపలుకుపూఁబోణియనుచు, మేనుదాల్చినక్రొక్కారు మెఱుపటంచుఁ
బజలుగొండాడబంగారుపతిమజాపఁ, నలరుజవరాలు రాజవాహనునియాలు. 42

క. అయ్యాలుమగలుగాటపు, నెయ్యంబునఁగాపురంబు నెరపుచు నెడఁదన్.
దియ్యందన మెసఁగఁగమరు, నయ్యయుఁబాల్కవలిపట్టియట్టులనుండన్. 43

చ. మునుపాకగోరపుంగలన మొక్కలమొప్పఁగనిల్చిమార్తుఱన్
దునుముచు తేనకుత్తుకనుద్రుంపఁగవచ్చెడు ముల్కికడ్డమై
తనమొయిగడ్డిపోఁచగనెదందలపోయుచువీడి; సామియు
ప్పును మొగినీఁగనేఁడతనిముద్దుపొలంతుకచూలుదాల్చుటన్. 44

ఆ. తనమగండుకొడసెనను సుద్దియాలించి, డెంపమునను మిగులకుందిక్రుక్కి
మగువయొక్కనాఁడు మగబిడ్డఁగనిమేను, విడిచియప్డెచేరె వేల్పుటెంకి. 45

ఉ. అప్పుడు వేగులేగియదియంతయుఁదెల్పఁగఁగుందిదారులన్
గుప్పునఁబిల్చి తేఁడు "నిసుఁగుంగొని తెండ" నియానతీయనా
చొప్పునఁదెచ్చికందువును జొక్కపుటంతిపురంబుఁజేర్పఁగా
ముప్పిరిగొన్న మక్కువను బ్రోచెను తేనియనుంగుచానయున్. 46

క. తనకుంబిడ్డలులేమిని, దనబిడ్డనిపగిదిఁజూచితలిదండ్రులువో
యినకొఱఁతయొదవకుండఁగఁ, గనిసాఁకుచునుండె తేఁడుకనికరముమెయిన్. 47

గీ. అంతకొన్నాళ్లకా తేనియనుఁగుమగువ, కరువుతాల్చెదుఁజిట్టుముల్ గడితమయ్యెఁ
గోరికలుమిక్కుటంబయికొనలుసాగెఁ, గానునకుఁగల్గెనొకవింతకలిమిపెంపు. 48

గీ. పగడపుంజిగిఁదెగడెడు చిగురుమోవి, మెల్లుపూవు తెఱంగున వెల్లఁబాఱె
మించువాలును గేరెడు మెలఁతయారు, నల్లత్రాఁచును బలుమాఱు నవ్వఁజాగె. 49

గీ. పుడమిపూఁబోణియాలేమకడుపునందుఁ, గూఁతురై పుట్టవలెననుకోర్కిఁజేసి
మున్నుగాలోనఁజూచ్చుచున్నదోయన, మగువకునుమిక్కుటంబయ్యెమంటిచొఱ.

క. అమగామమయ్యె; నడకలు, కడుఁదొట్రిలె; బడలికలును గాటంబయ్యెన్;
దోడప్రలోకకొన్ని సవరెను, బడఁతుక కనుజాలోకింతవఱలెను నపనక్. 51

గీ. నెలఁతుక కనిట్లు తొమ్మిది నెలలునిండె, నంతనొకనాఁడు బంధుగులలర; సాటి
ప్రాలు గంటలుబహాళిమైఁగడన సేయఁ, గనియె నారామి టారిచక్కనికొమారి. 52

వ. అప్పుడు రాజవాహనుం డింతంతనరాని సంతసంపు వేలుపుజాలున నోలలాడి; యిలువేలుపులకు హెళిమీఱ జోహారులొనరించి! కడునడఁకువను బుడమిరేడు యంత్రము దనకిడిన యందుగరలఁ బుడమిజేజేలకుఁ బసవనంబుగ నొసంగి; యొక్క చక్కని మూరుతంబున గారాబుకూఁతునకుం గళావతియనియును; దనకుసుఖలో వఁగిన విసువాసంబునం జేసి పడవాలు బుడుతకు విజయసారుండనియును; బేళ్ళిడి తెంపంబున మఱియొక తెఱఁగున నలవలఁపక యిరువుర నొక పరుసునఁ బరికించుచుఁ గంటికి ఱెప్పయుంబోలె నరసికాపాడుచుండె నటుపిమ్మట. 53

గీ. పూవిలుకజీరు సోయగమున నునవ్వు, ముద్దుకొమరులసరవి నాముద్దురాలు
కాంచెనిరువురఁదనదువంగడపుఁబాల, వెల్లి వెలయించునిందుజాబిల్లులనఁగ. 54

గీ. రాజవాహనుఁడెంతయురహిని బెద్ద, వానికిడియెను బేర్వీరసేనుఁడనియుఁ
జిఱుతవానికి విక్రమసేనుఁడనియు, విందులంపఱసంతోసమొందుచుండ. 55

చ. బుడుతలకిట్లు పేళ్ళనిడి ప్రోచుచునుండఁగఁ గొన్ని నాళ్ళకు
య్యెడనయని ముద్దులాఁడి మెయిను ప్పతిలెం దెవులొందు; వెజ్జుల
ప్పుడుకలమందులెల్లఁ గొనపోయి యొసంగిరి కానియించుకేన్
బొడవడపయ్యె మార్గము పొందినయట్లు వెలందిమిన్నకున్. 56

క. ఇట్టులు గొదవుఁ దెవులున, నెట్టెట్టొకొన్ని నాళులిడుమలఁబడి మై
నట్టె! దిగవిడిచె; బుజవుం, బుట్టువు దొరముద్దరాలు పాగులఁగ విందుల్. 57

గీ. అప్పడేలికతనజవరాలు వేల్పు, పట్టుఁ జేర నెడందను బిట్టు గాల్చు
నుత్తలపుటెంగలంబున కోర్వలేక, తొయ్యలిఁ బలంచియిట్లు వందురఁదొడంగె. 58

చ. "పడఁతిరో! తోడినీడవలెఁబాయక యుండెడు దానవిప్డునన్
విడిచి సురుంగఁగాఁదగునె వేలుపుటెంకికి; నింకనెట్టునే
నిడిచిగఁబొంగి వచ్చు బలు నెంజిలి సంద్రము నీఁదుదున్; గటా!
యొడలు దొరంగకుండ నెటులుగ్మలిరో! నిలుపంగ నోపుదున్. 59

క. నీమేనన నామేనన, నోమగువా! వేఱుకలదె? యొక్కటికాదే
నీమేనిఁగానకున్నను, నామెయి నిముసంబు నిలుచునా? విరిబోఁడీ! 60

సీ. సకియరో! నామాటజవదాటియొఱుఁగవుబొంకులమారులపొంతఁబోవు
పెనుబూటకపుమాటలనుజెంతఁజేర్పవుగయ్యాళిచెలులనుగాంచఁజనవు
కొలువుదుకాంద్రసెక్కుడుకూర్మిఁబ్రోతువుకోర్కిమైనసదలకుయ్యావిందు
కనుఁగొందువొకచిల్లిగవ్వగాఁబెఱసొత్తుఁబరసంబులాడవుపలువనైన
విందులంచును బెఱలంచువీసమైనఁ, దలఁపవఱనీదుడెందపుఁదమ్మినకట!
పొందఁగలనకొనీవంటిపూవుబోఁణి, నువిదరో! యింకవేయిపుట్టువులకైన. 61
గీ. కనులపండువునకుముగింపునఁబొనర్చి, యెలమియనుమేడవాకిలితలుపుమూసి
మదియ సెజ్జపెనుదివ్వియమట్టుపెట్టి, నన్ననదఁజేసిచనితివేవన్నెలాఁడి. 62
గీ. కటకటా! నూరెఱుంగనికందువులను, నమ్మికొలిచెడునుడిగంపుఁగొమ్మగముల
నుసుఱులొక్కటిగానున్నయువిదగుంపు, వదలిచనసెట్లుచదిగొల్పవాలుగంటి!'
మ. అనియిట్లెంతయుఁగొందలంపడుచునొయ్యారంపుఁగ్రాల్గంటిమే
ల్గొనముల్ చెయ్వులువేమఱున్ దలఁచుచున్ లోలోఁగుమారిల్లుచున్
గనులన్ ముంతలఁబోసినట్టులుగనీర్గాఱన్వగంబొందున
మ్మను జేనింగనియూఱడించుచసరమ్మంతుల్ కదున్ప్రత్తిమై. 64
క. దిట్టతనంబునజేజే, గట్టునుమేనఱికమాడఁగలదిట్టఁడవీ
విట్టులనుగుట్టుచెడికడు, బిట్టుగవాపోవఁదగునెవెంగలికరణిన్. 65
క. కటకట! రారేవెలుఁగా!, దిటవించుకలేకనీవదిగులొందినచో
నటమటముదీర్చుమనుఁజెం, గటఁజేరివియింకనెవరుకాతురొ? చెప్పమా'' 66
ఆ. ఇట్టుప్రెగడలాడునట్టిచల్లనిమాట, లెల్ల జేనిమదికిజల్లెడంకుఁ
బోసినట్టినీటిపోలికవితగాఁగఁ, బెద్దమంతువలుకునొద్దఁజేరి. 67

వ. ''అక్కటకటా! రాచుక్కలదొరా! వెక్కసంపుటెక్కటులకు మది చిక్కంకేసి నిక్కంపుఁ దెలివితేటలు వీటిబుచ్చుట నీబోటి మేటికిం బాటియగునే? యెయితాలుపులకుఁ బుట్టుటగిట్టుటలు మొట్టమొదటనే కట్టెఁడి తామరపుట్టువు విన్నవువున బన్నియుంచెఁ గావునఁ బుట్టినవెల్లం గిట్టుట సాజంబు. తోడినీడపోడిమిని వీడక యనయంబు మిత్తివెనువెంట హత్తియుండి తతిఁగనిపెట్టి యెట్టిబరవసంబుగల వాట్టులనైన నొక్కపెట్టునఁ బొట్టంబెట్టుకొని పోవుంగాని నేలకలంతవట్టునుట్టికట్టుకొని యుయ్యెలలూఁగనిచ్చునే. వేలుపులతెరువును మేలమాడనొకో యన నబ్బరంబుగఁ బెరిగిన గుబ్బలులకును; బుడమిపడఁతుకకు మొలనూలివడువున నడరుకడలికిని; నారులనాలవెంట నెసతెగకుండఁ బాఱునేఱులకును; గోరంపుఁ దలమాటునఁ గూరుచు

మిత్తి చెలువకుం బులుపులుపరకలుగాక మానిసి పురువులన నొక లెక్కయే. పాటల పాటసాయలును; గడలిం బడవలమాలుములును; వెల్లువలం బుల్లలగుంపును; వేలుపుతెన్నున నీరుతాలుపుజాలును; గూడి వీడెడుజాడను గాపురపుఁగడలి నాలుమగలు; నన్నదమ్ములుఁ; దల్లిదండ్రులు మొదలుగాఁగల బంధుగులు పొందుగఁ గొన్నాళ్లు కూడియుండి పిదప వీడుచుందురని పెద్దలు తద్దయువక్కాణించిన సుద్దుల నాలకింపలేదే. ఇందులకై వగలం బొగులందగదు. కావున మగువయెడంగల తగులంబును దిగవిడిచి; బగబగరగిలెడు దిగులును దిగఁద్రావి; తెలివి దివ్వియ దెందంబునం గ్రందుకొనంజేసి దొరిన గారాబు టొయ్యారికి నోరెపుఁగళ్లును; నీరును; నూవులును మొదలుగాఁగల పెఱచెయ్వులొనరింపు" మనవుడు నారాబొబ్బమెకంబుకొంత నిబ్బరంబు నెమ్మదిఁ బ్రబ్బికొనంజేసి తన పన్నెలాఁడికిఁబున్నియపు జగంబులబ్బాట కెన్నెన్నియో పెఱజగపుఁ గర్జంబు లొనరించి కొడుకుఁం గూఁతుం జూపెట్టుకొనుచు నెట్టెట్టో మనుగడ గడపుచుండె నంత కొన్నినాళ్లకు. 68

ఆ. ఉన్నవాండ్రఁజూచి యుడుకార్చుకొనకుండఁ, గన్నుఁద్రామికొడుకుఁగవనెవండొ
డొంగిలించివేసురింగఁ; దానెచోటికో, కీడుతటినిమేలుకూడుటరిది. 69

క. వెతకుడుచుచుఁ బనకొమరుల, వెతకుటకైకడలకెల్ల వేగరిమూఁకన్
బతనముసఁ బంచెనొడయఁడు, వితయయ్యెన్ వారలెంతవెదకినఁ దుదకున్. 70

ఆ. ఆపుడురాచసింగమారాటమునుబొంది, తనయునంగకొమరులనుదలంచి
కనులవేఁడినీరుకాలువలైపాఱఁ, బట్టరానివంతనిట్టులుండె.

సీ. "చిన్నారిపొన్నారిచిఱుతకందువులార! బలుపున్నియంబులపంటలార!
కలువలనూడువంగడపుఁగ్రొన్నెలలార! గొనబైనరతనాలకొట్టులార!
కలుకులుమెచ్చుచక్కఁదనంపుగనులార! మురిపెంపుముద్దులమూటలార!
రాణివొప్పారెడురాచయేనుఁగులార! దొరలేనినాపాలితొడవులార!
పోయితిరెయక్కటా! నాదుపొందువిడిచి', యనుచుఁబలుమఱువెతలొందు; నన్ని కడలు
కలయబరికించుఁ; దలవోర్చు; నలువఁగిత, నెడఁదనువలంచిరాపడువెడఁగుపగిది.

గీ. అంతపల్లాయనంబువారయగుడెంచి, పలుతెఱంగులనాఱడింపఁగఁగలంత
కొంతదిగఁద్రావిదిటవునుగుదుయపఱిచి, యెట్టులెట్టులొప్రొద్దులునెట్టుచుండి. 73

సీ. తప్పిపోయినకుఱ్ఱలుతనకుమరలఁ, బొడవవకయున్నఁదనయొఁడుబొట్టియకును
[illegible] యెల్లనింగొమాన్ని, [illegible] చుకొనుట [illegible].

వ. ఇట్లు తలంచి తన డెందంబు తీఱని కొంచెలంబున మునింగియున్న కతనంజేసి రా
చచిలుకపుఁ బనులపై నేవపాటమి; యవి యెల్లందన ప్రెగ్గడతలనిడఁబోవ నతండందు
లకియ్యకొనక తనయొడయనికి మరల పెండిలిపై నిచ్చయొదవించి వెనుకటియొసఁగుల
కు విడుమరగావింపనెంచి యిట్లనియె. 75

సీ. "కడిఁదికొంచెలములన్నాటంపుఁజీఁకటుల్ తొలఁగింపఁ దేటవెన్నెలనెలంత
సెరగులన్గోనఁ జెచ్చెరఁ మున్కలొనరింపబలితంపుగంగ్రగొడ్డలి నెలంత
దోసంపుటసటవండురుచున్న యవనునఁ జేయిచ్చిప్రోవనెచ్చెలి నెలంత
కడలేనిగడితంపుఁగాపురంపువిలాఁతినోడఁగూర్చినడుపఁ బ్రెగ్గడ నెలంత
యెడఁదనంటినయుడుకులవడినడంపఁ, జలువలనొసంగుపన్నీటికొలను నెలఁత
పున్నియంబులకిక్కయౌ ముత్తెమేడ, తెరవుచూపింప నెత్తినదివ్వె నెలఁత. 76

చ. అలసటనొందినయ్యెడ నెడనల్లనసంచ తెఱంగుమీఱఁగ
జలకరుపెంచి; తావివెదచల్లెడుపైఁటచెఱంగునన్ మెయిన్
జలువలె సంగవిచుచును; జక్కరపల్కులమించుతీయనౌ
పలుకులనాడిలోఁగలఁతపాచునదారయఁ బెండ్లమేగదా. 77

ఆ. కొలలనెల్లమాపుఁ; గొందలంబులఁ జొప్పుఁ, గొలముపెంపుచేసిగొనబుచూపు
నాలిఁబోలినట్టిదాలియేగాక వే, ఒండులేదుసుమ్మువండిమగఁడ! 78

గీ. ప్రెగడవితమునహితవునువినిచి; కన్న, తల్లికైవడినోరెమెంతయునొసంగి;
పనులబానిసవలెఁబాటువడి; సుగంబు, వెలవెలఁదివోలెఁగూర్చునజెలువమిన్న.

గీ. మగువమగవానియొడలిలోసగమటంచుఁ, బ్రౌనుడుగులాడుచుండుమగానఁజాన
లేనివాఁడారయఁగనఱమానిసిసుమి, వేవెలుఁగువంగడపునిండుచేవెలుఁగ! 80

గీ. కనుక నామాటకొనుగావనక! సోయ, గంపుగనియగునొకవాలుగంటికేలు
పట్టి; మమ్ములసంతోసపెట్టి; నిలువఁ, బెట్టుమీయిల్లు; చెలఁగంగఁజుట్టలెల్ల"

గీ. అనుడునమ్మాటలకు నెదనలరి ఱేఁడు, మంజుభాషిణియనియెడుమగువనొర్దుఁ
బెండ్లియాడెనుగానియావెలఁదిమొవటి, పెండ్లమునుబోలుగొనములెవ్వియును లేక.

సీ. అనయమ్ము పెఱగీములను ద్రిమ్మరుచునుండుజంకదొక్కించుకబొంకుటకును
బలుకుపల్కునకుబాసలుపెక్కులొనరించునలుకుసెంపదుదోసములనొనర్ప
మగసిమాటనుదాఁటమొగమోటనొందదుకల నేనిఁదలఁపదుకనికరంబు
పనివాండ్రఁబురువులపగిదినిబరికించుఁదనమేలెతాఁగోరికొనుచునుండుఁ

దోడిచేడెలతోఁ గయ్యమాడుచెపుడు, గరువపడుచుండుఁదనకున్న కలిమి నెంచి
యెంతవారల నేనియు నీసడించు, మంచిచెడుగు లెఱుంగ కమ్మించుబోణి. 83

గీ. ఆజగాజంతతనయొడయనితలంపు, నెఱిఁగియున్నదిగావున నెట్టులైన
సవతికొమరితెనల్లుఁడౌచంద్రవర్మ, కిచ్చిపెండిలి సేయింప నెంచుకొనియె. 84

క. ఏలికపిమ్మట నాతని, నేలికయని పేరువెట్టియెల్లపుడమిఁదా
నేలుచుపోయిగ; సరినవ, లాలన్ మీఱంగ నెదఁదలంచెనసమునన్. 85

గీ. అక్కతంబునఁ దనమది వెక్కసంపు, టలుకగలదయ్యుఁ దేనియలోలుకఁ బైకిఁ
బలుకుచుండెను దనమాఱుపట్టితోడఁ, గసవుగప్పినబలుబావికరణినపుడు. 86

క. తనచేరువ దొరబుడుతకుఁ, దనయనుఁగుం గొమరితెకును దగునొజ్జలతోఁ
డనుజదివించెను విద్దియ, లనువుగ నాయొడయఁడెల్లయరుసము నొందన్. 87

క. చదివెడునదనువ నొజ్జల, కెదురుకఱపునట్లువారలెల్లచదువులన్
దుదదనుకఁ జదువఁదొడఁగిరి, యదిరా! యనిచూపఱదలనబ్బురపడఁగన్. 88

ఆ. చదువఁజదువఁ దెలివిఁబొదలిరాయిర్వురు, విద్దెలందు మంచిబుద్ధులందుఁ
బొడమియెపుడు నాఱిపోనిసంగాతమన్, దివ్వెకూడమదులనివ్వటిల్లె. 89

సీ. చదువులుచదివిరా మొదటివేల్పైనియు ననయంబుఁ దలవంచుకొనకయున్నె
కబ్బంబుఁ గూర్చిరా కలుఁగుపుట్టుగునిరాబారియేనియు సిగ్గుపడకయున్నె
వీణియల్ మీటిరా వినుచూలిచూలియేన్గడిగిల్లులొనరింపఁగడఁగకున్నె
బవరంబొనర్చిరాబంతి తేరుల ఱేనిపట్టికేనియుబీతుపుట్టకున్నె
యొల్లవిద్దియలకు వీరయెల్లయనుచు, నందఱును వేయినోళ్ళఁ గొండాడుచుండఁ
బురుడులేక చెలంగిరాపుడమిఱేని, యనుఁగుబొట్టెయుఁ బసవాలుగనినపట్టి. 90

గీ. ఇట్లుకొన్నాళ్లుగడవనయ్యిద్దఱకును, జిఱుతతనమించుకించుకతొలఁగిపోయి
యెల్లసుగములకిల్లయైయెసఁగెడునెల, జవ్వనము మొల్కలెత్తఁగఁ జాగెనపుడు. 91

సీ. కలువఱేకులకువంకలనొత్తుకనుఁగవఁ దనిసిగ్గొకించుకగునిసియాడ
నలఁతిలేనగవు వెన్నెలగుంపులెంతయు మోముకల్వలఱేనిమసురుకొనఁగ
మురిపమింతయులేనిముద్దుపలుకులఁ జిన్నిపూఁదేనియల్ చిందుచుండఁ
జెలువమన్ మిన్నేటియలలోయనంగ నూగారుతోడ నెతఱులలమికొనఁగ
వేల్పురాజాలనెఱికురుల్ విన్నఁబుచ్చ, నడలబెడఁగున నేనుంగునవ్వుచుండ
నాఁటనాఁటికి మేల్జవ్వనంబుమిగుల, కొనలుసాగఁదొడంగెనక్కొమలికిని. 92

ఆ. చెలువుపూవుఁగొనిన చెలువున; బంగారు, పతిమయునుబిదాల్చు పసిఁడి; మేలుపు
పువమినిల్చినట్టివడువున; నక్కొమ్మ, జవ్వనమునమిగులఁజానుమీఱె. 93

సీ. మోముసింగారంపుముప్పుటఁబొసమిన తెలివమ్ములట్టికన్నులు చెలంగఁ
జందురునంటున్నకందుమాదిరి మొగంబుననూగుమీసాలుపాలుపుమీఱ
నలరువిద్దాలుపుఁగొలువుకూటపుఁబీటవడువున యొమ్మెంతో వెడఁదయురొమ్ము
నేనుంగుతొండంబు నెక్కుసక్కెములాడుపోలికఁ గేల్దోయి పొడవునూపె
నెలుఁగుమబ్బులరవలిని గెలువఁజాగె, దిట్టఁదనమెంతయునుమదిఁబట్టువడియెఁ
గూర్మిదళ్ళ వాయి కాంచినకొమరునికిని, దలిరుపాయంబుగలిగెడుతఱినినంత. 94

చ. వలపులపట్టుకొమ్మ; తెరువర్లకుబెబ్బులి; జాజికొమ్మకుం
దలఁపనికీడు; తుమ్మెదలదండునకుందొలినోముపంట; రా
చిలుకలమూఁకకిమ్మ; పెనుచెట్లఁజిగుర్పఁగఁ జేయుసామి : క్రో
యిలగుమికాటపట్టు; చెలువేమున నామని వచ్చె నయ్యెడన్. 95

సీ. రాచిల్కలకునక్కరంబులనభ్యాసంబొదవింపవచ్చినయొజ్జనంగఁ
గెంపుకన్నులుఁగురాగుంపువాకట్టులవిడిపింపవచ్చిన వెజ్జనంగ
మ్రోడులనంటినముదుసలితనమెల్లఁ బాపవచ్చినరాచబారియనఁగఁ
బొలయల్కగలయాల్మగలచేరువనుగూర్మిగలుపవచ్చినచెల్మికాఁడనంగ
వెలఁదివిడిచికలంగెడు వేడ్కకాండ్ర, బొబ్బలిడఁజేయు పెనుగుండె దెబ్బయనఁగ
నెల్ల వారలమదులకు నెలమినొసఁగు, నామని చెలంగెమిగులసొంపావటిలఁగ. 96

ఉ. పండినయాకులూడ్చిపరువంపుఁ జిగుళ్ళనుదాల్చిచెట్టుక
న్పండువొనర్చెఁ; గానయను పైదలియామని తేనిరాకకున్
నింపుతమిం జెలంగికడు నేర్పుగఁ బ్రాఁదొడవుల్ వివుర్చుచున్
మెండుగఁ గెంపుతానగలమేననుదాఁగయిసేసెనోయనన్. 97

సీ. బట్టుపైపులుకాసిపిట్టలగ్గింపఁగోయిలకూఁతబూరకొమ్ములుగ మొరయ
విరిసినమోదుగువిరులదివ్వెలుగ్రాలఁగమ్మపుప్పొడిదుమ్ముగ్రమ్ముకొనఁగఁ
జిగురుటాకులులాలుజెండాలచాలుగనెల్లతుమ్మెదదిమ్మవెల్లువలుగ
మొగిలిపూరేకులుముల్కులగమిగాఁగవలిగాలియులివుబేసులుగ పఱలఁ
దనకుదగ్గఱచుట్టమైతనరునలరు, విలుదొరనుగూడిసంపెగవిరులతేరి
నెక్కి తెరువర్ల నేఁదఁగ నెనఁదలంచి, దాడివెంచేసె నామని తోఁటపొలిఁ. 98

గీ. అడవికన్నెకునామనియొడయనికిని, బెండిలియొనర్పనదనను వెలఁదిమిన్న
యుడిసముత్రెంపుఁబ్రాలనసడరిఁగాన, నెల్లెడలమల్లెమొగ్గలు పెల్లుగాను. 99

సీ. చిలుకలపలుకులెతోలినుడువులుగాఁగఁ బలుమొగడలు సేసఁబ్రాలుగాఁగఁ
దేఁటులరొదపెండ్లిపాటలగమిగాఁగ ననజొంపములుదోరణములుగాఁగఁ
గలికికప్పురపుఁదిప్పలుతిన్నియలుగాఁగఁ బుప్పొడుల్ గందంపుఁబొడులుగాఁగఁ
దలఁబ్రాలుమల్లెపువ్వులకూటువలుగాఁగఁ బేఁగపూఁబొదలుపందిరులుగాఁగ
మివులపూచినమోదుగుపువునివాళి, పళ్లెరముగాఁగ; వలికరువలినిగడలు
చెట్లఁబ్రోఁతలుజేరువలై చెలఁగఁ; గాన, చేడెనామనిదొరపెండ్లియాడెనపుడు. 100

గీ. మున్నె పోయినవలపులుపొడమెమఱలఁ, జెట్లులకుఁ; గెంపుకన్నలపిట్టలకును
జెసియొఁజిననాఁటికాకులచెలిమియపుడె, జగమునకుఁబర్వెనొకవింతజవ్వనంబు. 101

క. అడవియనుపడఁతియలరను, కొడుకనుగనెనన్నమాటగుప్పనవినియ
ప్పుడెపిల్లలనిడఁదొడఁగెను, గడుసంతసమునను గ్రద్దుకానుపులెల్లన్. 102

సీ. గుజ్జుమావులమీఁదఁగూర్చుండిచిలుకలువిరివిల్తుపొత్తంబువిప్పిచదువఁ
గడిమిచెట్టులఁ గెంపుకంటులింపుగఁబాడిపలతేనినిదుర మేల్కొలుపుచుండ
జాజిపూఁబొదలలోజమిలిముక్కొలులుతియ్యవిల్కానిపద్దెములుచదువ
సంపెఁగ్రకొంబూవుచప్పరంబులఁదెలిపులుఁగులుమరుపాటచెలఁగిపాడఁ
జలువలనెసంగువలికరువలినిసుంగు, చెఱుకువిలుదొరరాకమచ్చికనునొడువ
వేడుకలకెల్లనెల్లయై వెలయుచుండెఁ, బూవుతోఁటలుగడితంపుఁబోలుపుమీఱి. 103

సీ. జముకడపడఁతుకకొమరుఁడై కానయన్నిరిపెంపఁబొదరిండ్లఁ బెరిఁగి పెరిఁగి
తేఁటిబోటులజోలపాటలఁగడుఁజొక్కి తీఁగెయుయ్యాలలఁదూఁగితూఁగి
తమ్మిపూఁజెఱువులకమ్మబూఁదేనియలానుచుజలకంబులాడియాడి
కడునెమ్మదినినడకలయందుఁదలకూర్చిపుప్పొడితిప్పలఁబొరలిపొరలి
చిన్ననాఁటనెమిక్కిలిచేవగలిగి, తెరువరులఁబట్టిపీడించుతెఱఁగెఱిఁగి
పావనయొనర్చుచామనిసామియాన, మరునిచెలియై మెలంగుఁదెమ్మెరనిసుంగు. 104

వ. ఇట్లెల్లయయుల్లంబులకింతంతనరానిసంతసంబొదవించుననకారుచాఁగుచున్నయదనున.

సీ. తొలకరికల్కిపుల్గులనెన్నడలదిద్దుమెట్టదమ్ములజిల్గుమట్టెలలర
నీలికల్వలడాలుడీలుసేయుఁగఁజాఁకనుఁగవసఱసిగ్గుగడలుకొనఁగఁ
జిందంబునోగినవ్వునంవంబుగలకుత్తికనుముత్తియపుఁబేర్లుగ్రాలుచుండఁ
చలిమిటాకులఁబోలుకలికికై సమ్ములవిలుసఱాల్గలయుంగ్రములుచెలంగ

నసదుకొనునకొ ద్రాణమంద మొసఁగఁ, జెవులకునుగమ్మలొకవింత చెలువుగూర్పఁ
బుడమియొడయనిగారాబుబుడుతవచ్చెఁ బూవుఁదోఁటహొరంగునుబాడగనంగ

ఆ. ఇట్టులొక్కరి తెయు సే తెంచియాయింతి, మిన్నయొక్కపొన్న గున్నపొంత
వెన్నెలదొరజాలతిన్నెపైఁగూర్చుండి, కొంతయలఁతఁదీర్చుకొనుచు నెదుట. 107

సీ. విరి తేనియలతీపు వేడ్క కాంక్షకుఁజూపు బలితంపుఁదేఁటిబోటులహొరఁగుఁ
బండ్లగుత్తులుమల్చి నగకాంక్షనొగిఁబిల్చి చవిచూపురాచిల్కసకులపాలుపుఁ
జిగురులఁదమకిచ్చు చెలిమికాంక్షను మెచ్చు చెలువంపుటూఁడుకోయిలలసొగసుఁ
దమ్మితూఁడులొసంగు నెమ్మెకాంక్ష బెడంగుతలఁచురాయంచతొయ్యలులపసుఁ
గాంచి;తమిమించి;యెలమినగ్గించి. ,,యరరె! చెలుకువిలుకాఁడ! నీపనుల్ చిట్టకములు
రెంటినొక్కటిచేసెడుదంటతనము, నీకకలద,, నికొండాడె నెలఁతమిన్న. 108

గీ. ఇట్టుకొండాడి ''ఖోరినయెమ్మెకాంక్షఁ, గలసిదొరలేనిసుగములఁగాంచుటకును
బులుఁగులేమేమిచేసె నొపున్నియములు, బత్తివెలయంగఁబొల్లింటిబాములంచు. 109

గీ. అట్టికలిమికి నేనోఁచనైతినకట, తండ్రినెరలేదినామాఱుతల్లిపలుకు
వీనులనుజొన్పనన్నెక్క వెడఁగునకును, బలిమిమైఁగట్టిపెట్టఁగఁదలఁచెమది . 110

సీ. తలిదండ్రులాడుపల్కులకియ్యకొంటినా దొరబిడ్డపైఁజెల్మితొఱఁగవలయు
మదిలోనికోర్కెతెల్పుదునయ్యకంటినా మేరమీఱినసిగ్గునోరునొక్కు
ననుఁగునెచ్చెలులకువినిపింతునంటినా వెలిసుబ్బనోయన్న వెగడుమెండు
ఎడఁదనవలవంతనడఁగింతునంటినా వలజుఁడెనాగుట్టుబయటఁబెట్టుఁ
చిన్ననాఁటనుండివిజయసారునిమీఁద, జెలిమిపలపుతీఁగెతలఁపుమడిని
బొదలఁజేసియిపుడుపురువుగొట్టెడుతఱి, కాంచిపైచు టెట్లు! కాచు టెట్లు!,, 111

ఆ. అనుచుఁదనదు డెందమునన గ్గలపుఁగొంద, లంబునొందితనతలంపునెట్టు
లైనఁదీర్చుకొనుటకంకిలిలేకుండు, నదుపునరయుచున్నయదనునందు. 112

సీ. తన తేజుచేజగంబునకుబంగరువన్నె గలిగించుమినుమానికంబువోలె
నిద్దంపుఁబండు వెన్నెలలచేఁవనియించుదొరలేనినిండుచందురుఁడువోలెఁ
గ్రమ్మనపొగ నొక్కకడఁద్రోచి వెలుఁగొందుసతెనాలుకలవేల్పుసామివోలె
వలపుగుంపులనాల్గువలఁకుల వెదచల్లుగొనబైనక్రొమ్మావిగున్నవోలెఁ
జెఱుకుపాలకుఁజవులనుగఱపఁజాలు, కులుకుపలుకులనలరురాచిలుకవోలెఁ
జెలువుమీఱెడుదళవాయిచిన్నబిడ్డఁ, డల్లనల్లనఁబూఁదోఁటకరుగుదెంచె. 113

క. అరు దెంచి చెలువపూఁబ, ప్పరపుల నడయాడి; దాఁక పందిరులకడన్
దిరిగి నెలజాలు దాపిన, యరఁగులు పరికించి; యరుసమందుచు నెదుటన్.

సీ. పసుమానికములు దాపిన హొన్ను బొమ్మలను వెలలేనితనరూపు వెల్లివగాఁగ
బులు కానిపులుఁగు గుంపుల కెల్లఁ దనపల్కు_మంతు కెక్కిన మేలుబంతిగాఁగ
జడిజాలిపిట్ట వెన్నడలకుఁ దననడయొజ్జ పు నేర్పడి మేటియొజ్జగాఁగ
గందంపు మలమీఁది కమ్మతెమ్మెరలకుఁ దనయూర్పు చిఱుగాలితల్లి గాఁగ
మిసిమిఁదులకించు తొలుకరి మెఱుపనంగఁ, జికిలి చేసిన వల కేని చిలుకనంగఁ
దిరుగుచుండె మపగడంపు ద్దీఁగె యనఁగఁ, బూవుఁదోఁటను వెలయు నప్పొలఁతిఁగనియె

క. కనియల్లనఁ జెంగటికిం, జని కన్నుంగవను మిగుల జాల్వారెడు నీ
టిని జెఱఁగున దుడుచుచుని, ట్లనియెన్ డెందంపుఁ దమ్మినంటిన కూర్మిన్. 116

సీ. “తలగాము రాయండు తారసించిననాఁటి నెలపోల్కి_ నెమ్మోము పాలుపుతఱుగఁ
బూఁదేనె నిండిన పొందమ్మిలో యనఁగనుఁగవ నీరు లుగ దలుకొనఁగ
నల్లనల్లన వ్రాలునల్లమబ్బో యనఁ జిన్ని వేనలి వీడి జీరు కాడఁ
దని గాలిఁగదలుచక్కని పూవుఁదీవియ వడువున నెడ మేనవడఁకుగదుర
నొడలను పదాఱువన్నె పసిఁడికరంగి, కాలువలుగట్టె నోయనగడితమయిన
చెమ్మటలుగ్రమ్మ; నీవిట్టులుమ్మలింపఁ, గతమదేమొకొ తెలుపుమా కలికిమిన్న. 117

చ. చెలువరో! యొక్క_రాచబలుసింగపుగాదిలిపట్టివీవు; నీ
పలుకులకీఱతాఁబలుగఁ బల్కెడువారు మఱెక్కి_; కన్నన
న్నలను మెలంగుచుండుదురునమ్మి చెలుల్ ; కతమేమివంతకున్!
గల తెఱఁగెల్ల నాకిపుడు క్రన్ననఁ దెల్పవె; యేమలాఁతినే. 118

చ. చెలియరో! తల్లిదండ్రులకుఁ జెప్పనికందువలైన నాదుపాం
తలకరుదెంచి; తమ్ములపుఁదావిగుబుల్కొనదండనిచ్చి; వీ
నులనిడుచుందువక్కలి; ననుంగుఁజెలీ! యిపుడేమిదోసమున్.
జలిపిలిఁదెల్పకుండుటకుఁ; జానరో! నన్నెడసేయఁబాడియే” 119

చ. అనవుడు రాచకూఁతు రెదయందలి కొందలమాఁగి యిట్లనున్
“వినుమొక గొప్పముప్పొదవె; వేసటకోరిచిపిన్ననాఁటి చె
ల్మినిమది నెంచి నీవు తగుమేలొకఁ డిప్పుడొనర్చితేని దు
స్సహ మదెలి కాఁదె!” నాఁజిగురుబోణి కినద్దొరబిడ్డఁడిట్లనున్. 120

చ. అడిగినబొందిఁగల్గునసువైనను గొంకకచేసిపంగ ;నీ
యుడిగము బంటుచందమున నోరిమి మైననయంబు సల్ప ; ది
ట్టఁబడనయియేనునిల్వఁగ నెడంపను గొందలమంద నేల ? నో
పపఁతిరో ; గౌరు నెక్కిచిలుపంచలఁమూలుడుదానిచాడ్పునన్. 121

చ. తపయక తెల్పు ; చేయదగుదానినిజే సెదఁ ; గాలిచిచ్చునన్
బడుమని కోరినం బడెదఁ ; బట్టెదసింగపుగున్న నేనియున్ ;
గడలినిదూఁకుమన్న నిదె గ్రక్కునదూఁకెదఁ ; బాపఁడేనిబ
ల్పడగలనున్న మానికములం గొని తెమ్మనఁబోయి తెచ్చెదన్,, 122

క. అనవుడు ఱరాకన్నియమది, వనటందఁగఁ ద్రావిలోనవలెడివలపున్.
గనుఁగవ వెలిబుచ్చుచుని, ట్లనియెన్ దళవాయిబిడ్డ కారడ మొదవన్. 123

క. " కలఁడొకయల్లుఁడు నామా, ర్తలికాతఁడు మొఱకు ; తులువతనపుఁ బనులకుం
బలియుఁడు ; కల్లలకిలు ; దొం, గలకొజ్జలు ; జూదగాఁడు ; కట్టిండిసుమీ. 124

క. పొట్టతెగఁగోసిచూచినఁ, గట్టా ! యక్కరము సున్న ; గడితప్పది క్కైన్
బెట్టివెదకించినను బొడ, కట్టదసుంతైనఁ జెలివిగాదిలిసకుఁడా ! 125

సీ. ఇనుపగజ్జెలతల్లి మొలమిఁజిందులు ద్రొక్కి వెడఁదయా నెమ్మోమునడుమ నెత్తరు
అగ్గిగుండంబుల నెగ్గులాడెడుకన్నుఁగవ చంద్రనిప్పుకల్ గ్రక్కుచుండఁ
బెనుతాడిచందానఁ బెరిగిన నెమ్మేను పూచినబూరుగుపోల్కిఁ దనరుఁ
జిట్టివెండ్రుకలొప్పసిరమును బొడగన్న బూతాల పేఁడనుబుద్ధిపొడముఁ
బాయమారయనలువది పైని రెండు, కాల్చి పరికించినను లేదుక నికరంబు
కోడిగంబాడు గొనములఁ గొండమన్కి, నడవి మెగమైన మంచివాడుకన్న 126

ఆ. పేరుచంద్రవర్మ ; పెద్దలుచీమకై, వడిగడించినట్టి పైక మెల్ల
వెలవెలందుకలకు వెచ్చించిజోగియై, కూడులేక యిప్పుడుండుచుండె. 127

చ. మడుఁగును బోలువంగసము మైలయొనర్చి ; కొలంబువారిలోఁ
గడుతలవంపులంబడి ; చొకాటపుఁగీరితి పీటిపుచ్చి ; యొ
ద్దడి వెతఁగన్నవారలను దప్పక వేఁడుచుఁ ; బ్రొద్దు లెట్టులో
కడపుచునున్నవాఁడతఁడు గాటపు నెవ్వగ నానగంపరై. 128

ఆ. వానిఁదెచ్చి యొక్క మానిసిఁగావించి, పేర్మినన్నె సంగిపెండ్లిచేసి
యతని పేరఁబుడమినంతయుఁ బానేల, వలఁచెనవతికల్లితండ్రిపిపప. 129

వ. ఇట్లు తలఁచి నిన్న నా చెన్నఁటిం బిలిపించి యెన్నెన్నియో రాచిన్నెలుతిన్నపఱిచి నాకన్నతండ్రియగుమన్న ఱేఁడు తనపోఁగునందగులుకొనినవాఁడగుటం జేసి యాతని చెంతకుం గొంపోయి యాకట్టెఁడింగట్టెదుట నిలుచునట్లు కట్టొనరించి జగజెట్టియని యు; జెట్టిదప్రఁజివ్వాల నెట్టెఁడులనైనఁ బొట్టక్రొవ్వుమట్టుపెట్టిచాపకట్టుగాఁబడఁ గొట్టఁజాలినదిట్టయనియుఁ; బుట్టని బొట్టియలకుఁ బేళ్లువెట్టి; చీఁకునకుఁ జేఁగ పట్టించి; గోరంతలుకొండంతలుచేసి; మాటల తేటలఁ బందిళ్లువెట్టి; నోరటుగ నేమేమియో నూఱి చెవికెగఁబోసి యాముదుసలి బకుగుమీఁద మిక్కుటపుటక్కుటికము నెక్కొనంజేసెనంత. 130

సీ. గట్టుమక్కికిసీసకంబు పెట్టినయటు గుడిసెకు మేల్కట్టుగూర్చినట్లు
బొండుమల్లెసరంబు బోడికినిడినట్లు కాకిముక్కునఁ గెంపుగట్టినట్లు
మసిగుడ్డలోపలమానికంబిడినట్లు సలుగు మేనను గందమలఁదినట్లు
వెండిపళ్లెముఁ దెచ్చి వేఁపిపైనిడినట్లు ముదుకచీరను జరీయదికినట్లు
పిల్లిసిరమున బలుదివ్వెపెట్టినట్లు, తండ్రి నామాటుతల్లిబోదనల నమ్మి
పరువుమాలినయాచంద్రవర్మకిపుడు, కట్టిపెట్టఁదలంచెసంగాతకాఁడ! 131

గీ. ఆలివలఁజిక్కియున్న నాయనుఁగుఁదండ్రి, కిదితగదటంచు నుడువువారెవరు! నేనె
నుడువదొరఁకొన్న నోఁదనవఁతిపలుకె, పాటిసేయును గాని నామాటవినఁడు. 132

ఉ. కావుననట్టిబెట్టివపుఁగాఱియపుట్టకమున్న నాదు మేల్
త్రోవను నీకుఁ దెల్పఁదగు తొయ్యలు లెవ్వరులేమిఁ జేసినే
నేవినిపింపఁగావలసె; నిక్కము డాఁపఁగనేల? నీపయిన్
నావలపెల్లఁ జిక్కె; నిఁక నన్నుఁ బమిందరిఁ జేర్చిప్రోవవే. 133

సీ. చెలిమిఁ గాపవు నీవ; చెలిమికత్తియవీవ; వెలలేని నాపాలి వేల్పవీవ;
యాటపాటములఁ దీర్చునట్టిసామివి నీవ; దొరలేని యనుఁగుబందుగుఁడవీవ;
యెలమి కన్గల్వలకిమ్మ క్రొన్నెలవీవ; తలఁపుఁదమ్మికి వేఁడివెలుఁగు నీవ;
పెనుకోర్కెలనొసంగు పెట్టుఁ జెట్టవు నీవ; బలుపున్నియంబుల సామివీవ;
యెల్లజగములు నీవ; నాయుల్లమీవ, వెలియు నుఱు నీవ యెదఁగల్గు వేడ్క నీవ
పలుపలుకులేల? నమ్మి నాబ్రతుకు నీవ, మదిముసుఁగు వెట్టనేల? నామరుఁడవీవ. 134

క. నినుఁ గానియట్టులుండిన, ననుఁ నమ్మని చేరఁదిగిచి నాకడ గండ్లై
ల్లినుబాపవారలెవ్వరొ, వినిపింపవె నాదుపాలి విరివింటిదొరా! 135

చ. దరముననిల్పియుత్తరునుద్రుంచి; యొకల్ దిగనాడినీదుతం
డ్రిరహినినాదుతండ్రికిని డెన్మోయి; నీవునునన్ను నేఁడున
వ్వీరివిలు కానిఁదోలి; మెయి వేమొసఁగంగదె; యట్లు కానిచో
వెరవిఁక లేదుసూ; మరుని వేఁడిమి వాపికొనంగ నెచ్చెలీ! 136

ఉ. చిన్నటనాఁటనుండిమనచేసిననేస్తపుబల్మినిట్లుసి
గ్గన్నదిమాని; తెంపుమెయినాడినమాటమఱొక్కమాడ్కిగా
నెన్నఁగబోకుమీయెడఁద; నీయెలపాయమదెల్లనీకునే
జన్నియపట్టితిన్మరుఁడెసాకిరిమాటలు వేయునేటికిన్ 137

ఉ. ఇందులకీవు సంబడకయిట్టటులాడితి వేని దేఁకువన్
బొందియనిప్పజేకటికపూవిలుదాలుపుపాలుచేసి; నీ
పొందునుబొందుదారినిఁకముందటిబాములనైనఁగాంచి; నా
డెందములోనకొందలముడిందనినుందమిఁగేలువట్టెదన్.,, 139

అ. అనుడువిజయసారుఁడబ్బురమందుచుఁ, బొలఁతి తెగువమదినిబొగడి; యామె
వలపుతీఁగగట్టిపరికింపఁదలపోసి, యిట్టులనియెఁగూర్మియుట్టిపడఁగ 139

ఉ. "వింటిమిఁ నేఁడునీవలనవింతలుక్రొత్తలు; చాలుఁజాలువా
ల్గంటిరో! రిత్త నెంజిలిఁగలంగుటపాడియె తెల్విమాలినీ
వంటివలంతి; యింటఁగలవాసినివీసరపుచ్చి మేటిరా
దంటలుపల్వురుండఁగనుదాడనుజేర్తురె పేదనొక్కనిన్? 140

ఉ. సింగపుఁగన్నియంగొనఁగసింగపురాయనికొప్పఁగాకయే
నుంగునకెట్టులొప్పెడుననుంగుఁజెలీ! మదిబీఱువాఱుటన్
వెంగలివౌచుఁదోఁచినదివేమఱునాడుచునుంటివంతలో
నంగడముట్టు నేతలఁపునంగలకోరికలెల్లఁ? దొయ్యలీ! 141

సీ. అలరుఁగ్రొంబూవుతావులఁజల్లుచెవ్వానియసమునుజ్జగములనలమికొనియె
మలవిల్తుకంటిమంటలనవ్వుచెవ్వానిదినుసుమీటి నతేజుజెనలఁగమ్మె
గలనమార్తురకుత్తికలఁద్రెంచుచెవ్వానివాలుమేల్డాలునఁగ్రాలుచుండెఁ
గనువిప్పుదొరఁగోడిగంబాడుచెవ్వానియొడమినిర్వేదలనోముచుండె
నట్టినెఱరాచజాబిలికనుఁగుఁబట్టి, వకటకట! పోలుపొందెఱుంగకకరంబు
పేదతనమునవెతలొందువెడఁగునన్నుఁ, గేలుపట్టిననీకేమిమేలుగలుగు? 142

సీ. నీయయ్యకొలువులోనెలఁతలతలమానికమ్మరమ్మనుపెంపుపమ్మవోవ
నిలువేల్పుగానిన్ను నెంచికొల్చుచునున్న చెలిమిబోటులమోముచిన్నవోవ
నెల్లవారలునిన్ను నేలికకఱచేతినిమ్మపండనుమాటనీటఁగలయఁ
గసటెఱుంగనినీదుకడిఁదివంగసమనుమడుఁగుపుట్టమునకు మైలసోఁక
బందుగులలోనఁపలవంపుగ్రందుకొనఁగఁ, బదుగురునుగాంచినవ్విచప్పటలుగొట్ట
సూడులందఱువ్రేలెత్తిచూపనకట!, పేదనుఁబెండ్లియాడిన లేదు మేలు. 143

ఆ. చమురులేనిదివియచందానజక్కఁగా, నీకునాకుఁజెలిమినివ్వటిలదు
నీటఁగంచరములు నేలఁగలంబులు, నడుచుటరిదిగాదె పడఁతిమిన్న. 144

చ. ఎనమతిలేని నెయ్యమునకెద్దడితాఁబగవానికైవడిన్
వనటలఁబెట్టి; నిల్కడను బాపి; చిరాకును బెంచి; నెమ్మదిన్
పనరెసుతేఁకువందఱిమి; తాలిమిఁదూలిచి; దానితావునన్
గినుకనునిల్పుఁ; బిమ్మటనుగీడులుపెక్కొదవున్వెలందిరో! 145

చ॥ వగలకుఁగాపురంబు; పగవారలఁదాఁగలిపింపఁదోడు; బం
దుగులకుఁగిన్క; నేస్తులకుఁదోడ్పడలేనికడిందివంత; యా
ల్మగలకుఁగల్గుపెన్మరులుమాపెడుబెబ్బులి; తెల్విదివ్వెపె
ద్దగనొనరించుతెమ్మెరగదానిఱుపేదతికంబుపైదలీ! 146

సీ. కలమాటనుడివినఁగల్లగానెంతురుచెలికాండ్రుపిలిచినఁబలుకకుండ్రు
తనవారిలోపలఁదలవంపుతలకూడునిల్లాలుమాఱుమోమిడునుగినుకఁ
గడగండ్లువిడుపకకాపురంబొనరించుమేలుగొనంబులేమెఱయకుండు
నొరులుచేసినతప్పులొక్కటతలఁబడుఁజెడుగొనంబులువచ్చిచేరునెఁపద
నాఁకటికినడ్డుపడువారు; చీఁకటికిని, దోడుపడువారలేవంకదొరకకుండ్రు
గొప్పవారలకపకేఁగఁగొంకువొడము, లేమికెనయగువెతమఱిలేదుపుడమి 714

క. తలిదండ్రులప్రేముడికిన్, వెలియైనాబోఁటికిఁటికిపేదనుదమిఁబెం
డిలియాడియక్కటక్కట!, పొలఁతీ! నీవేమిమేలుపొందెదొచెపుమా 148

గీ. ముందుగాలేవడినివెతలొందిపిదప, సిరులవలననుసుగములఁజెందవచ్చుఁ
గానిముందుగఁగలుములఁగాంచిపిదపఁ, జేదఱికమొందుటెంతయువెక్కసంబు 149

గీ. కాననీవెట్టితలఁపులుకట్టిపెట్టి, బలిమిఁగలుములఁజెలఁగురానెలకొమారు
నొక్కఁడునినీకునచ్చినదక్కనిదొర, వెలఁదిరో! కేలుపట్టుమావేక్కఁ,,ననుడు 150

సీ. వేవినతఱిని వెల్లవాఱు నెలమాడ్కి నును మోమునను విన్నఁబనముదనరఁ
దమ్ములఁ గ్రొందేనె త్రావి వెల్వడు తేంట్లకరణిఁ గాటుకనీరు కనులజాఱ
వలపుగుబ్బలి మీఁదివడ గాలివడువున మొకుఁ గ్రోళ్లనిట్టూరుపులు చెలఁగ
వెన్నెల జేనిపైఁ గొన్న చీఁకటులన మోమున నెఱికురుల్ ముసరుకొనఁగఁ
దెమ్మెరవడం కుపిరజాజి తీఁగపోల్కి, గదలికలు బంగరపు మేనఁ గప్పలుకొనఁగఁ
బులుకుపులుకున వళ్ళవాయుబుసుతఁ గాంచి, యీ తెలుంగు ననకొ్క మ్మయిట్టు లనియె 151

క. "తొలకరి మొఱుపుం దీవల, వలెఁ గలుములు నిముసమున నవచ్చుం బోవుం
జెలి కాఁడ! వానిఁ దిరమని, తలఁచుట కన్నను వెడంగుఁదనమున్న దియే 152

గీ. తులువకే నమ్మంచియదనునఁ గలుగు సిరులు, కానితఱిమంచివారికేఁ గలుగకుండుఁ
గలిమికుప్పాగి; లేమికిఁ గలఁతనొందఁ, దగదటందురు చదువఱుల్ జగమగండ! 153

చ. కొలలకుఁ ద్రోవఁ జూపుఁ; జెడుకోరికలన్మదిఁ జొన్పు; నిచ్చలి
చ్చలు గరువంబు రేఁపుఁ; గొనసాగఁగనీయక బత్తి మాపుఁ; బె
ద్దలయెడ నమ్మకంబుఁ గడు దవ్వుగఁ జోపు; నెసంపఁబున్నెపు
న్వలనికిఁ బాపుఁ; గల్మి చెలివాఁడి మగంటిమిఁ జూపి నెయ్యుఁడా!

చ. కనుఁగవకింపుగాని దురఁ గల్గఁగనీయదు; పెంచు నాసలన్;
గనుపడనీదు పెద్దలను; గల్లఁకిల్లొనరించు నెమ్మదిం;
బొనరుచు లేనిగ్రుడ్డితనమున్ జెవుడున్మొయిదారికకటా!
వినుసిరి చానకర్జములు వింతలుగా వెయనుంగు నెయ్యుఁడా! 155

ఉత్సాహ. తెలివిమాలినట్టి వానిఁ దెల్వి గల్గువానిగాఁ
గొలము లేని వాని మంచికొలము గల్గువానిగా
బలిమి లేని వాని గొప్ప బల్మిగల్గువానిగాఁ
గలిమిచేడె సల్పుచుండుఁ గాడెచిట్టకంబుగాన్ 166

చ. వెలచిగురాకు బోఁడి వలె వెక్కసపుం బలుబూటకంబులన్
జలిపికడిందికొంవలపు సంద్రమునం బడవైచిపోవునీ
కలిమి వెలందుకన్నతము గానెఱనమ్మెడువానికన్నవె
గలియొకఁ డుండునా? పుడమిగట్టిగనారసి చూడుమా మదిన్ 157

ఆ. సిరులు హెచ్చెనేనిఁ జిక్కులు హెచ్చును, సిరులు హెచ్చకున్నఁ జిక్కుసున్న
సిరులు గలిగియుంటె సేమంబొ! లేకుంటె, సేమమో? తలంపు చెలిమికాఁడ!" 158

క. అనిపలికి "సంగడీఁడా, విను" మనిమఱియిట్టులనియెఁ "జేదఱికమునం
దునుమానుసులకునరసినఁ, గనుపట్టుంగొన్నికొన్నిగడితపుసుకముల్ 159

సీ. చలితంపులోనిడాయలపెంపునడఁగించుఁగడుపున్నియపుదారి గానిపించు
దయ్యాంబునయంబుఁదలఁపఁగట్టొనరించునెనలేనికనికరంబెసఁదనించు
దురుసుపల్కులునాల్కతుదఁజేర్పనదలించునోర్మిఁగ్లైదుమేళ్లనుగ్గడించు
గరువంపుబలుబూచిఁగడలకుమఱలించుఁదెలిసినవారిపొంతలకుఁబంచు
విందులందుమిగుల పేకిమివెలయించుఁ, దలఁపునకునుజాలఁదనివిఁబెంచు
సేవగింపఁదగునెలేవడిమాకిన్ని, సుగములొసఁగుచుండజగమగండ! 160

ఆ. మగలవెంటనేగిమగువలూడిగములఁ, జలిపిమిగులసంతసంబుఁగూర్చి
గరితతనమునెల్లఁగాన్పించినెగడుట. పేదతనమునందుఁగాదెసకుఁడ! 161

సీ. పడఁటిపుట్టువునిరాబాకక్రాల్గంటిక్రొత్తడితనంబడరెనెట్టడినకాదె
బొంకెఱుంగనిశేనిముద్దుటిల్లాలిక్రొత్తడితనంబడరెనెద్దడినకాదె
వరుసతేరులశేనిపట్టివాల్గంటిక్రొత్తడితనంబడరెనెట్టడినకాదె
నలుఁడనురారాచతలకట్టునెలఁదిక్రొత్తడితనంబడరెనెద్దడిఁకాదె
పాండుఁడనెడుశేనిపట్లనెలంతక్రొ, త్తడితనంబుపేదతనమునంద
కాదెయడరెనట్లుకావునలేవడిఁ, జెలిమిచెడునటంచుఁదలఁపవలదు 162

క. బలువిడినెద్దడియనుతె, క్కలికాఁడొకతఱినిజెలిమికలిమినిదాఁడొం
గిలెనేనిమరుఁడుమనకు, న్నెలుపొసఁగంగలఁడువానిగీటడఁచివెసన్ 163

ఆ. చిన్ననాఁటనుండికన్నారనీగొనం, బులనుగాంచివలచిమున్నె నాదు
మదియొసంగియుంటి; మఱియిప్పుడీయొడల్, గూడనొసఁగుదానఁగొనవెయనుఁగ

గీ. మరులనువరాలగనిమనమదులయంద, పాదుకొనియుండఁబేదలమాదుమెట్లు?
నీవుకాపురమనియెడినేలనేలు, నొడయఁడవుకమ్మరాణినైయుందునేను 165

సీ. నిక్కంబుదప్పనినేలఱేఁడవునీవయతనియాలగుచంద్రమతిని నేన
పదితేర్లయెకిమీనిమొదటికందువవీవచాలుపేరింటిప్రోయాలనేన
మిన్నేఱుతలఁదాల్చుమేటిదేవరవీవగట్టులదొరముద్దుపట్టినేన
విరివింటిదొరఁగన్నవేల్పుసామివినీవపాలేటిగారాబుపట్టినేన
చిలుకతత్తడినెక్కుడుజియ్యవీవ, యతనికింగడుఁగూర్చెడురతినినేన
యనితలంచుచునెమ్మదిఁదనివిపొంది, కాపురముచేసికొందమక్కఱలుదీఱ 166

చ. తనచెలిమాటఁదండ్రిజవదాటకయుండుట ; మాఱుపల్కిన
న్ననయముఁజంద్రవర్మయనునాతనికీయఁదలంచుచుంటయున్ ;
గనినవెలంతపోవుటయుఁ ; గాంచియెదందిగులార్చికొంటిని
న్గనుగొని ; దయ్యమున్నటికిఁగన్పతిచెన్నివనంచుఁబొంగితిన్. 168

గీ. అట్టిప్రియబతేనినావలనడవిపాలు, సేయకేలుము ; తమినీదుచెట్టవట్టి
నేనుపహరించియిడుమలేనీకుఁగాను, బొందుదాననుసంతోసముగనుసఖుఁడ !,, 167

ఆ. అనుడువిజయసారుఁడాయింతికిట్లనుఁ, "జిచ్చులేకమంటమచ్చరించు
నీదుతండ్రివినిననెంతేదియప్పుడు; వెడలనడఁచునన్నుపీటినుండి 769

గీ. పొలఁతిరో ! నిన్నునొకరాచబొబ్బమెకపు, గున్నకీయంగఁదలఁచుచున్నతండ్రి
చెవులకొకమాటిపేదనుజెట్టపట్టి, నట్టిమాటలుసూదులైయుపకున్నె 170

గీ. అగ్గికినిగాలిబాసటయైనయట్లు, తండ్రికినుకనునీమాఱుతల్లిరేఁప
నొసలుతెలియకయతఁడెట్టిచెడుగొనర్పఁ, జెనువసేయఁడు? తెల్పుమాతెఱవమిన్న

గీ. చెలియ ! యెత్తువారిచేతిబిడ్డండునీ, కన్నతండ్రి; యతనికతలునీకు
నాకువింతలటవె; నాతిరో ! యిదివిన్న, మండిపడుచుమనలఁజెండనున్నె 172

గీ. కుడిచికూర్చుండఁజాలకగొడవయొకటి, మీఁదనిడుకొనుటెంతయుమేలుగాదు
కాననీజతనములింకకట్టిపెట్టి, మంచితెరువునుబట్టుమామగువ ! ,, యనుడు 173

సీ. కలికికొప్పననొప్పకన్నెగేదఁగులతో విరజాజిపూఁదావివియ్యమంద
నెమ్మోముపైనిద్దనెలవంకబొట్టుతో జింకపాక్కిలిచాలఁజెలిమిసలుపఁ
బరువంపుజలువకప్పురముతోఁ బములంపువలపులుగోడిగంబులనొసఁగ
నఱుతనుదాల్చినయాణిముత్తెములతో మానికంపుసరాలుమాఱుమలయఁ
బలుమెఱుంగులుచిఱునవ్వుగలసిపొలయ, ముక్కుఁ దుంగరకెమ్మోవిముద్దులాడ
విజయసారునకిట్లనువెలఁదిమిన్న, పలుకుపలుకునఁదేనియలొలుకుచుండ 174

చ. "అలుకనునాదుతండ్రినినునక్కటికంబుతొరంగిపొమ్మనన్
జెలువుఁడ ! వెంటవచ్చెదను ; జెందెదనేనునుబాలికత్తెనై
యలజడులైననుఁ సుగములైననుహోళినినిన్నుఁగూడి ; నీ
కెలమినిగూర్చుచుండెదనుసిక్కటులొక్కటచుట్టుముట్టినన్ 175

చ. ఒసలనువంచిపాటుపడియోరిమిమైఁబగలెల్ల; మాపులన్
బసలికతీఱమునక్కలిడిపమ్మినవేడుకనున్నమట్టుకే

కుసుమము; లెట్టిచిక్కులకుఁ గొంకక సైచుచు; నాకుటిల్లసాం
ద్రసరసనందమాల్యగలహారి యిదే యని మెచ్చ నందఱున్ 176

ఉ. కూరిమినీ వెలందియడుగుల్ దమి నొత్తుచు; నీదు నెమ్మదిం
జేరినవంతలం దొలఁచి; నేఁగులు నాబలుముండ్లనన్నిటిన్
నేరుపుమీఱఁ జెంపఁగ నెనిక్కుపుఁగాపురపున్నగంబుల
య్యారె! యి వే యటంచు మదినారసమందఁగవచ్చు నత్తఱిన్ 177

చ. మనకిల నేలుపోచిలుకమావుపజీరుని మెట్టదమ్ము లే
యనయము నమ్మి కాపురము హాళి నొనర్చుచుఁ; గల్మి పెంపునం
గనులను గానకుండు పలుగాకులసుద్దుల నెంచి నవ్వుచున్ ;
దనివిని బొందిప్రొద్దులను దాలిమిఁబుత్తమనుంగు నెచ్చెలీ! 178

ఆ. ఇడుములనిఁ గరవపడుచు నేలనుగల్గు, చెడుగు వేడుకలను విడిది కలిమి
చెలువవలనఁ గలుగుసిలుగులఁ దలపోసి కొనుచుఁ బ్రొద్దుపుచ్చుకొందమనఁగ! 179

కం. మరల నెడఁదిపియఁ జెలిమిచ, మురననునెక్కొనఁగఁ జేసి మొగ్గలమగు పె
న్నెరగులనని రులన్నిటిఁ, దొరఁగింపఁగవచ్చు" ననుడు దొరబిడ్డఁ డనున్ 180

ఆ. " లేమ! లేమి నేమి లేమిని హెచ్చఁజి, రాకు; దానివలన పీఁక చెడును
పీఁక చెడినయంత వేదురుముదిరిని, న్నేమనందు నెక్కొయెలుఁగరాదు 181

గీ. ఆట్టి యొడసివు సైరణయడఁచి పుచ్చి, యిపుడు చేసినకర్జంబు నప్పుడు తలఁచి
వనట నొందఁగవలసివచ్చు నెలంత, కాన నాపల్కు విని తెంపుమాను" మనుడు

సీ. సుప్తంపునాఁ జెక్కుటద్దంపుదోయి పైఁ జిఱునవ్వు వెన్నెలల్ జిగులు నింప
వలకేని తూపులఁ గెలుచు వాల్జూపులకొనలు క్రొమ్మించులఁ గ్రుమ్మరింపఁ
బసమించు నెమ్మేని వలపు లెల్లెసఁగ గ్రమ్మి కోనను గందంపుఁ గోనసలుప
విరజాజి నెత్తావి వెదచల్లు నెటికురుల్ తేఁటిజోటులజోలపాటపాడ
ముంగర మెఱుంగుఁ జిగురు కెమ్మోవి రంగుఁ, గలసి యొండొంటితో వను జెలిమి సేయ
నక్కళావతి దళ వాయియనుఁగుసిసుఁగుఁ; గాంచి యిట్లను నెయ్యంబు గడలుకొనఁగ

సీ. "చిన్నారి యడుగులఁ జిఱుగజ్జియలు మ్రోయ నేనుంగు నడకల నేగుదెంచి
కమ్మని మైతావి కమలకుమలయంగ నల్లనల్లనఁ బైఁటనలవరించి
కరువలిఁగపలుచక్కనిమల్లెపూఁదీవ చెలువునఁ బజ్జలఁ జేరి నిలిచి
కన్నుఁగవకుఁ జెల్లి కత్తెయౌ చిఱునవ్వుపాలయంగఁ డీయనిపలుకు పలికి

నీకుఁగలిగినయట్టిచిరాకునడఁచి, యలుకవోఁగార్చియోరిమిగలుగఁజేసి
సుగములొసఁగూర్పఁదగినట్టిమనువయోర్తు, బాసటగనుండవలదెయప్పట్టునందు.

క. ఎద్దడిఁగలిగెశుభనటుల, గ్రద్దనఁగడవంగఁజెట్టఁగానేర్పమెయిన్
సుద్దులనుదెల్పినీమది, దిద్దందగువిందులేకశౌఁగెట్లుపడున్. 185

గీ. కూటికినిపేదవైననుగాలమునందు, నీవుసుంతైనఁబేదవుకావు; కానఁ
గనికరంబుననీపాటిచనువొసంగి, పున్నియముకట్టుకొనఁగదేవన్నకాఁడ!" 186

ఆ. అనుడుఁవిజయసారుఁడలఁతినవ్వొక్కింత, కన్నదమ్ములందుగడలుకొనఁగ
నిట్టులనియెరాచబొట్టియఁబోడగని, తలపులోనినలపువెలివిరియఁగ. 287

చ. "నెలఁతరో! నీవుదింగలుగునిక్కముమారయఁగోరి; యింతగాఁ
బలికితిగాక; నీపయినిబాళినిపీడిమనంగనేర్తునే
తలఁపులరెంటినొక్కటిగఁదానొనరించెనుమున్నెసల్లైపూ
విలుతుఁడు; జంపుసేయఁకిఁకవేయుఁడిగంబునకానవెట్టవే" 188

వ. అనుచు నయ్యింతియు నింతంతనరాని సంతసంపువేలుప్రజాలున నోలలాడియప్పడ వాలుఁబుడుత నిషుచెవియొఱుఁగకుండ విరివిలు దొరయొజ్జగా నలపుటేఁగలమెలగాఁ బెండ్లియాడె. 189

ఉ. కోరికలీసడించిపెనుకోనలబత్తినిజల్వమేల్నిరా
చారులయుల్లముల్దెపుదుపాయకనిల్చెడిమేటివేలుపా!
తోరపుఁగిన్కమీఱఁగనుదుంతహుమాదొరఁదుంచి; బాసవాల్
కూరిమికత్తకున్నగముఁగూర్చినవేలుపువాఁకతాలుపా. 190

క. సగమన్నన్ సిగమిన్నన్, సెగకన్నంగలిగినట్టిజేజేరాయా!
తిగకొటికలరాకాసుల, పొగరడచినదిట్ట! వేలుపులతలకట్టా! 191

క. నెలపాపిద్దునునేలయునిం, గలమునుగేస్తుండునీరుగాడుపుమినురూ
పులుగాఁగలయొడయఁడ! మరుఁ, బొలియించినపోరిడ! కడిఁదిబూచులఱేఁడా!

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్ర కౌశికసగోత్రపవిత్ర జయంతికులకలశార్ణవ రాకా కైరవమిత్త్ర భావనారాయణపౌత్త్ర రామనార్యపుత్త్ర వేంకమాంబా గర్భశుక్తిముక్తాఫల శ్రీమదాకుండివ్యాసమూర్తి దేశికపదసేవాపరాయణ భావనారాయణ ప్రణీతంబయిన కళావతీపరిణయంబను శుద్ధాంధ్రప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీభీమలింగార్పణమస్తు.



శ్రీరస్తు.

శ్రీభీమలింగాయనమః

కళావతీపరిణయము.

శుద్ధాంధ్రము.

ద్వితీయాశ్వాసము.

క. సిరులొసఁగెడుచెలిసుబ్బలి, దొరబొట్టియఁగూడి వేల్పుదొరయుంగటిదే
వరయుంగొలువఁగనలరెడు, సరిమీఱినఱేఁడ! వంతసంద్రపుటోడా! 1

వ. అటమీఁది కత తెఱంగాలకింపుఁడు. 2

ఆ. అట్లు పెండ్లియాడి యలరునుదాయియుఁ, బలెనుగలసి మెలసిపలుసుకములఁ
గాంచుచాలుమగలుకాపురంబొనరించు, చుండిరెదలవేడ్క నిండఁగొనఁగ. 3

సీ. ఒకనాఁడు తేనియలొల్కుకఁడీయనిముద్దుపలుకులనలరించుఁ జెలిమికాని
యొకనాఁడుమిగులవేడుకమీఱవీణియమీటి మెప్పించునునీటుకాని
యొకనాఁడుబలుచవులూరఁగూరిచికబ్బమునబళే! యనిపించునునుపుకాని
యొకనాఁడుచిత్తరువుసుబువొసినయట్లువ్రాసిహోలిఁదనర్చువలపుకాని
యొక్కనాఁడర్మిలిమొఱంవ నెక్కొనంగ, విరివిలువజీరపొత్తంబువిప్పిచదివి
వింతపడునట్లొనర్చునువేడ్కకాని, రాచచాలలమొగపుగారాబుపట్టి. 4

గీ. అంతఁగొన్నాళ్ళకాతేనియనుఁగుమగువ, వారియొరలేనికూరిమివలనఁగొంత
డెందమునసందియంబునుబొంది; దాని, కలతెఱంగారయఁగదాడికాండ్రననిచె. 5

ఆ. అనుపవారువోయి యయ్యాలుమగలకుఁ, గలిగినట్టికన్నెకలుపుమరులు
పొలఁకువలును; వారిపోకలులెస్సగా, నెఱిఁగివచ్చిరాణికిట్టులనిరి. 6

గీ. "తల్లిరో! నీవుతలఁచినతలఁపునకును, వేఱువితమేలకలుగును? విజయసార
నకళావతికేల్వట్టెనిక్కువముగఁ, గాంచివచ్చితిమమ్మమాకన్నులార. 7

సీ. విషజాలుగొజ్జంగివిరులదండలతోడఁదసఁబొటుగల్లునెన్నడలతోడ
వీడితావులనీనువింతవేసలితోడఁ గడుబసలినయట్టియొసలితోడ
సొగసియుసొగయనిసోలవుచూపులతోడనీటులుగులుకుజాఱైఎఁటతోడ
జిగిమించుకెమ్మోవిచిగురుకెంపులతోడనిసుదకన్నులఁదేఱునిదురతోడ

మొన్న నద్దమరేయిఁ బూఁబొదను విడిచి, వచ్చుచున్నట్టి తమక శావతిని మేము
కాంచివచ్చితిమమ్మ యోకలికిమిన్న, నమ్ము నిక్కమ్ము మాసహజమ్ములాన. 8

గీ. అప్పొదను వారు చెల్మిమై నలరుచుండి, మాటలాడుచు తజెనినీమాలు నిసుఁగు
విజయసారునిఁ బోఁడగని వింగడముగఁ, బలికిన తెఱంగు వినవమ్మ పడఁతిమిన్న ? 9

సీ. "వెలిఁ బాలు కడుపున విసము గల్గు పనంటి బలుపిల్లిఁ గప్పిన పాడునూయి
మేఁకపన్నియఁ బూని మెలఁగుచార్త మెకంబు తలగడ మరువున దాఁగు త్రాఁచు
చెప్పులలోపలఁ జేరిన పొట్టియ చిన్ని పూఁదేనె పూసిన కటారి
మగువరూపును దాల్చినస లెదురాకాసి కప్పయెలుంగున గ్రాలు చిలువ
నీటఁ జాడఁదీయు నేర్పరి ! పుట్టని, బొట్టియలకుఁ బెల్లు వెట్టు జంత
మాఱుతల్లి ; యామె మనకందు వెతఁగిన1 మిగుల నేగి వృషము సొగసు కాఁడె ! 10

ఆ. కానమరులు వెలికిఁ గాన్పింపకుండఁగ, మెలఁగుచుంచ మెలమి మిత్రదాసు
మనకు నడుమ కమ్మలచు జేరవైచును, జెలిమియిరువురందుఁ గలిగియుంట. 11

సీ. ఎప్పుడైన తఁడు గాన్పింపకుండిన వారి పేరిచేజాబులంపెదవు సుమ్మ
చనువుగా నెవ్వరైన నుమాటలాడిన మదిలో నిసట్టు తెల్పెదవు సుమ్మ
కను వేదురెత్తి నేననినాదు పేర నేచెలిమిన్న నైఁ బిల్చెదవు సుమ్మ
దారితప్పి మఱొక్క దారిని నేననన్నగీ మొన్నఁ దైనఁ ద్రొక్కెదవు సుమ్మ
తుంటవిల్తునికాఁక లఁదూలితూలి, కరము బడలిక నొక్కింతకన్న వోడ్చు
నదననన్నెంచి కలువరించెదవు సుమ్మ, పదునురుంచఁగఁ దమినిజాచెదవు సుమ్మ 12

క. మనపెండిలికతనీయెడఁ, దననాయుల్లంబునందతక్కమఱొకచో
టనుసుప్పకుండునట్టుల, పొనరింపవెప్పుడమి మెలఁగు పూవిలుకాఁడా ! 13

క. తఱియరసినాదుతండ్రికి, నెఱిఁగించెదనంతదనుక నెవ్విత మునమో
మఱకువను సైచి ప్రొద్దులఁ, గొఱయొదపకయుండఁ గడపికొనుమూసకుఁడా !" 14

క. అనిపలికి విజయసారుని, వెనువెంటం దోడికొనుచు వెడలెనెచోటికో
కనుఁగొంటి మొక్కపొదమరు, గునవించుక నిల్చి వారికూరిమి పెంపున్." 15

గీ. అనుడు దేవేరి మదినికట్టలుకగలిగి, యుండియును దానిబయలికి నుబుకనీక
తలఁపున నసిల్లికొని పసపసములొసఁగి, దాడికాండ్రకు సెలవిచ్చి తలఁచెనిట్లు. 16

ఉ. "అద్దిర ! దీనిగుండె దిటవంత టిత్రండ్రిని వక్కసేసి ; నే
నెట్టన గాఁపుగా నిడిన యుగ్మలిఁ గిసరించియుకోఁ !

ముద్దులమూటఁగట్టుతనపొంకపుజవ్వనమొక్క పేదకున్
ముద్దియ దారవోసెనటె ముందును వెన్కయుఁ గానకింతయున్. 17

సీ. అల్లిబిల్లిగ నిర్వు రాటలాడెడునాఁడె తప్పని నేనొక్కి చెప్పనైతిఁ
జదువులు నేర్పింపు మనదనుననిదికడుఁ జెడుగని తనితో నుడువనైతిఁ
బూఁదోఁటకిరువురుఁ బోయెడుతఱినైన మించుబోణిని మందలించనైతి
దోఁటలేనిచెల్మివిధుల వెంటవంటగా, వెడలమాన్పింపఁగఁ గడఁగనైతి
నకట! నామాటకింగ కాలంతరయ్యెన, నెదురుపల్కనిముగుద తానింతలోనె
యింత తెనువయొనర్పనంచెఱుఁగనైతిఁ, దలఁప నేనొండు; తలఁచె నుదయ్యమొండు.

చ. అలుకొకయింతలేక ననునక్కట! వాకొనరానికాఱులం
బలుక తెగించెనట్టె; తనపాట్లు దలంపక పేదనొక్కనిన్
జెలిమిని గెలుపట్టెనటె చెప్పక యెవ్వరితోడ; నింక నేఁ
గలఁతలఁ బెట్టుకున్నఁ జెడుఁ గర్జములన్నియు నొక్కపెట్టునన్. 19

తే. ముందు మిత్రదాసు బ్రమంగించి పిమ్మట, మన్న తనితోడ మాటలాడి
విజయసారువీడు విడిపింపవలె" నంచుఁ, దనదుడెందమునను దలఁచి పడఁతి. 20

ఆ. రాచవెజ్జు నొకని నింపి మాఱుఁ బిలిపించి, యొకకడానిగద్దనునిచి మంచి
పసిఁడితోడ వుటెన్నుఁ బసవనంబుగనిచ్చి, యిట్టులనియెఁ గూర్మి యుట్టిపడఁగ. 21

క. "చెడుగు మొగంబులు పెనురా, యిడి సేయుచు నిదురపట్టనీయవు రేలన్;
మడియింపఁగ వానికివిస, మిడవలయుం గానఁ దెచ్చియీఁగదె సరగన్." 22

చ. అనవుడు వానిపాడు గోనమంతయు నాతఁడెఱింగియుంట చేఁ
దినినను గొంత సేపు సుఖితీజన యట్టులకానిపించుమం
దును వసనంచి విప్పియిడఁ దొయ్యలి చేకొని కట్టెఁ బైఁటచెం
గునఁ బటుఁ వేచి యెట్లు యినఁగుం డెగ కానినిజంపు కోరికన్. 23

గీ. అంత వేఁకియుఁ దలయేరునలమికొనుట, మిత్రదాసొక్కనాఁ డెడమిక్కటంపు
టలజడిని బొందుచుండె నయ్యడ నెఱింగి, వచ్చె నచ్చటికా రాచమచ్చెకంటి. 24

ఆ. అరుగుఁ డెంచి తేనియలు చిల్కపల్కులఁ, బలికి వెలికిఁ; దనదు పైఁటచెఱఁగు
నందుఁ గ్రాలుచున్న మందుముల్లియ విప్పి, వానిచేతఁ బెట్టి పలికె నిట్లు. 25

సీ. "తలరోయు వేఁకి ... కింగలపుగుండు వేఁకి పాలింటి బల్తోఁకచుక్క
[illegible]

జన్మినాహత్తి నిజకాఁడుసింగంబువింతజవ్వనమిచ్చు వేల్పుబువ్వ
బహలికఁదొలఁగించుపన్నిటిపెనుబావిపలుజబ్బులను జెండఁ బ్రతుకుమందు
దీనిమూన్నాళ్లకైకొన్నమానుసెట్టి, తెవులుకైననుగొమ్మ'' నితెలుపరయొసఁగెఁ
గడిఁదికూరిమిబయలికి గానిపింప, సార! చెలియెంతజంతయోయారసిచూడ. 26

ఆ. మిత్రదాసుఁడంతమ్రింగకదానిని, బదిలపఱిచెనొక్కబదరికమున
గొప్పతెవులుగలిగినప్పుడుగొనవచ్చు, ననితలంచి తెలియకామెగుట్టు. 27

ఆ. అపుడుతోడుసువాసెననియెంచిదొరసాని, పుడమిఱేనికడకుఁబోయియతని
యదనెఱింగిమాటలాడుచుఁబల్కె వెం, బడిగఁగూఁతుకతననడివెనిట్లు 28

గీ. "కంటిరోకానరోతమకన్నబిసుఁగుఁ, బెండ్లియాడెనుజాఁడనిబు పేదవిజయ
సారుఁడుడిగంబుబత్తిమైఁజలుపవచ్చి, గీమునకుసామిదైయెనట్టులేమిచెప్ప. 29

క. నీకూడుగుడుచుచుండియు, నీకన్నియమదినచెఱిచెనీదువిలాఁతిన్
గైకొనఁదలంపఁబోలును, గాకుండిననిట్లుసేయఁగడఁగునె ఱేఁడా! 30

సీ. దొరబిడ్డయడుగుఁదామరలకే గానితా మ్రొక్కఁడుబలువేలుపునకునైన
దళవాయినిసుగునందమే కానియిసుమంతకనులెల్లదించువిల్కానినైనఁ
బసవాల్కాఁడుకుకుట్టనుడువులనే కానివిననిచ్చగింపదు వేణునైనఁ
జేరునదొరబోట్లచేఁతలనే కానితలఁపదుచెలులాడుపలుకులైన
నేమిమందులువ్రాసెనో; యేమిమంత, రించెనో; గానితెలియదురేవగళ్లు
లతనితోడిదెజగమనియలరుచుండు, మనకళావతియేమందుమన్నఱేఁడ! 31

ఆ. వలచువారులేరొ! వలపించువారలు, లేరొ? పుడమినడరులేమలందుఁ
గంటిమిటవెయిట్టికతలుమున్నెప్పుడైనఁ, బ్రొద్దువంగడంపుబొబ్బమెకమ! 32

క. ఇలునడిచెడకుండఁగఁ, జుట్టలుగొట్టకయుండఁజప్పటలు; తగువారల్
పలుమాఱునవ్వకుండఁగ, నిలుపఁగదే పేరుపెంపునేలయొడయఁడా!" 33

గీ. అనిపలుకనేయివోసినయగ్గిపగిదిఁ, గాలఁదాఁచినకట్రాఁచుకరణిఱేఁడు
మండిపడిపండిబంటులఁబిండుఁబిలిచి, పలికెనిట్లనికనులనింగలముగురియ 34

ఆ. "బంటులార! నాదుపట్టికిఁజెడుకలు, దలనుగఱిపిమరులుకొలిపిదానిఁ
బెండ్లియాడినట్టివిజయసారునికిసం, కెలలువైచితెండుకోలువునకును". 35

క. అనవుడు "నల్లే," యనుచుం, జనివారలువెదకివిజయసారునికింగిం
కనుసంకెలియలుదవిలిచి, కొనివచ్చిరిఱేనిమ్రోలకుంజలముమెయిన్. 36

గీ. ఇట్టులాని తేరమదినల్క పట్టలేక, కన్నుఁగవనిప్పులురుల మొగమ్ముజేవు
రింప నికకంటిపోలికఁ జెంపుమిగుల, నృపుఁడిట్లను దళవాయిబుడుతఁ గాంచి. 37

ఉ. "కట్టిఁడి! కండక్రొవ్వునను గన్నులుగానక నాదునెయ్యపుం
బట్టిని గల్లయిచ్చకపుఁ బల్కుల డక్కొనరించి దానికే
ల్పట్టితె? నీదుడెందముఁ బాడిదలంపక దొంగమాడ్కి; నీ
దిట్టతనంబు నీకెవరు దిద్దిరిరా? పలుగాకికుఱ్ఱఁడా! 38

చ. తొలుతను జీమకుట్టునొకొ దోమయొకుట్టునొయంచు వేయిక
న్నులఁగని పెంచినందులకు నంగనఁ గొమార్తె నెడొంగిలించినా
వెలమిని నోరికోగిరము నిచ్చిన బల్కులకక్కటక్కటా!
పలుగుఁదనంబునంగయి నెపండ్లను జీలిచి వైచినావురా? 39

ఆ. పెంచి పెద్దఁజేసి విద్దెలు నేర్పించి, నందులకును నాదుకందువునకుఁ
జెడుగొసంబుల్పఁ జేసితి; కుడిచెడు, కూడుకూలఁద్రోసికొంటి; తులువ! 40

ఆ. తల్లిదండ్రిలేనిపిల్లఁడనుచుజాలి, పడిమొసంద నాదుకొడుకుపోల్కి
నరయుచుంటిఁ గొంచెమైన నావిసువాస, ముంచవైతి; దోసమెంచవైతి. 41

క. మునుమీయయపోరితమునఁ, బోనరించిన మేలుదలఁచి పాలియింప నెపం
దనగోర్కె పొడమకున్నది, చెనఁటీ! యటుగాకయున్నఁ జీల్పనె నిన్నున్. 42

గీ. నేనునాటిన చెట్టును నెరుమదికి, మిక్కుటపుమెత్తఁదనమును నెక్కొనంగఁ
జేసినకతంబునను నిన్నుఁ జెండుటకును, బొడమకున్నది తెగువ; కావునను వినుము. 43

గీ. నేఁటిసుతనీవునిముసమీనేఁ నిలువఁ, గూసదట్టులనిల్చినఁ గూల్చివైతు"
ననుచుఁ దలవాంచి దళవాయియునఁ గొలిచెఁ, డేమితోఁచక ఆపడియెను గలంత. 44

క. పదఁతుక యోర్తు ప్రడాచెలి, కడకుం జనియామెతండ్రి గాటపుటలుకన్
బడవాల్ బుడుతకుఁ జలిపిన, జడిపపుటానతిని దెలుపబెగ్గిలి వగతోన్. 45

సీ. తెలిబొజులీనుముత్తియపుమేల్జగిలెపైఁ జిఱుబొమ్మలకుఁ బెండ్లి సేయవిడిచి
చిలుకబోదలకు మచ్చికమీఱఁ దినిపించుచున్న తీయనిపండ్లను జగించి
తలిరుజొంపంపుటఁదపుఁగురాళములఁ బూవిలువజీరునిపూజసలుపుట్టుడిగి
పక్కిరాజాలయుప్పరిగబంగరుతూఁగుటుయ్యాలచెలులతో నూఁగమాని
కన్నుఁగవ వేఁడినీటులుగడలుకొనఁగఁ, జిన్నివేనలివీపునజీరులాడ
వినువిఱిగినోఁదబ్బతొట్టువిన్నఁబాటు, దనరవచ్చెఁ గళావతితండ్రికడకు. 46

వ. ఇట్లువచ్చి యమ్మచ్చెకంటి కన్నీరుమున్నీరుగాఁ బాఱఁ దండ్రియడుగుదమ్ముల వ్రాలి
యిట్లనియె. 48

ఆ. "కన్నబిడ్డమీఁదఁ గనికరంబును బూన, కింత తెగువ సేయ నేల నయ్య;
యకట! లోనిదాయ యగుకిన్క నడఁచియా, సెలవునందు నూర్మి నిలుపుమయ్య. 48

క. ఒరులు చెవినూఱిపోసిన, పరుసంబులు నమ్మి కన్నపట్టికి సెరగుల్
పొరయించి వెతలఁ బెట్టుట, పరువెఱిఁగిన దొరకు నీకుఁ బాడియె తండ్రీ! 49

క. చిననాఁటనుండి యీతని, గొనములు గనుఁగొనుటచే సుగుణియని చక్కం
దనములకుం గని యనియెదఁ, దనుమేల్పడియుండియుండితిఁ దండ్రీ! తుదకున్. 50

క. తలిరుజిరా దొరదాడికిఁ, బలువితముల నోడి కేలుఁ గట్టితిఁ జెలువా
రలెఱుంగరు సూ యీతని, వలనను దోసంబు లేమ పరికింపంగన్. 51

ఆ. కాననమ్ముఁ జూచియైనను గోరంపుఁ, గలని తనితండ్రి బలిమి నీకు
నుసుఱులొసఁగినట్టి విసువాసమైనను, దలఁచి కనికరింపఁదగును దండ్రి!" 52

చ. అనవుడు రేఁచుమిక్కుటపుటల్కను గన్నుల నెఱ్ఱఁజేసి "నే
నినుబలు రాకొమారునకు నెమ్మిని బెండ్లియొనర్చి; యల్లవా
నినిమనయింట నేయునిచి నేలను నీకొసఁగంగ నెంచితిన్
జెనఁటిని జెట్టవట్టితివె? సిగ్గెదఁ బూనక నీవు కన్నెరో! 53

ఆ. నిండుసిరులనలరు నెఱరాచసింగముల్, పుడమి లెక్కలేక పొదలు మందఁ
గుడువఁగూడు; కట్టుగుడ్డయు లేనిచె, న్నంటినిక దొరకెనా? మగండు" 54

వ. అనినఁ గళావతి తండ్రి కిట్లనియె. 55

చ. "కడిఁది సిరిం జెలంగు నొక కక్కసపుం బలురాచబూచికిం
బుడుత నొసంగి యమ్మలికమౌం బిదపం బడుకం బెఁ బేదకిం
పసరు గొనంబులం దనరునట్టి యుటంకికిఁ బెండ్లి చేసినన్
బుడమిదొరా! యసంబు నినుఁ బొందదొ! పెద్దలు మెచ్చరో? మదిన్. 56

క. ఎనలేని కలిమి నలరెడు, నినుఁ బోలిన బల్లిదునకు నెటులల్లుండై
తనరెడు నితనికి నెద్దడి, తనమెక్కడనుండునయ్య? తండ్రీ! చెపుమా." 57

వ. అనిన రాజవాహనుండిట్లనియె. 58

ఆ. "నీదుసవతితల్లి నినుఁ జంద్రవర్మకుఁ, బెండ్లిసేయుమనుచుఁ బెక్కువగలఁ
దెలిపె నెలమి నామె పలుకుల కేనియ్య, కొంటి నిన్న; వాలుగంటిమిన్న! 59

క. మేమిరువురమిట్టులనీ, సేమంబునఁగోరుచుండ; సిగ్గఁతివై నీ
ప్రేముడిఁబలుకవు నెసఁగిలి, మామకులను గొందలంబుమల్లడిఁగొనఁగన్. 60

ఉ. పిల్లవు నీవె సాయనఁగ బిడ్డఁడవై నను నీవెయంచు నా
యుల్లమునందు నమ్మికొని యుంటిని గూఁతుర! యిన్ని నాళ్లయో?
తల్లిని సక్కనర్చితివి; తండ్రికి నంగవమూసినావు; న
న్నెల్లలు నవ్వఁజేసిత" ననిట్లను నయ్యకుబిడ్డ యర్మిలిన్. 61

ఉ. "విన్నపమాలకింపఁగదె వీఁడ్రుమవాఁడ్రుమబోలె వెఱ్ఱివై
యన్నలమిన్నమాట చెవియందొగిఁ జొన్పి; కడిందిబల్లిదన్;
గన్నులవిల్తుఁబోని చెలికానిని గాదని త్రోసియక్కటా!
కన్నని సుంగు డెందమును గాజియ వెట్టుట నీకుఁబాడియే. 62

గీ. అయ్యయో! యట్టిజగజెట్టిన వలఁదఱిమి, చెన్నఁటికిఁగన్నియను బెండ్లి చేసివాని
వలనసుగములఁగూరుపఁదలఁచుటరయఁ, గుప్పకాలిచి పేలాలుకుడిచినట్లు. 93

గీ. కానఁగినుకనుదిగఁద్రావి కనికరంబు, నీదు డెందపుఁదమ్మిని బాదుకొలిపి
విజయసారునిమనవీడువీషకుంష, మరలనుత్తరువైనరింపుమా బిజాన. 64

ఆ. అట్లునీవుసలుపవై తేని నుఁగూడ, నతని వెంటననుపుమయ్యయిపుడె
యెల్లవారికన్న నెక్కుడుచుట్టంబు, మగువలకునుదలఁపమగఁడెకాదె. 65

సీ. చక్కెరబొమలకుఁజొక్కంపుఁబెనులిబ్బి మదినెంచిచూచినమగఁడెగాదె
పువ్వారుబోండ్లకుమంగొంగుబంగారు మదినెంచిచూచినమగఁడెకాదె
కొమ్మసూటువలకుగుజ్జుమామిడిపండు మదినెంచిచూచినమగఁడెకాదె
పాలఁతుకలకుఁగోరికలనిచ్చుబలువేల్పు మదినెంచిచూచినమగఁడెకాదె
నెలఁతుకలకునుదొంటిపున్నియపుఁబంట, మదినిదలపోసిచూచినమగఁడెకాదె.
పడఁతుకలకును వెలలేని పసిఁడితొడవు, మదినిదలపోసిచూచినమగఁడెకాదె 66

క. తలిదండ్రులపైఁజూపఁగ, వలసినగారాముకంటెవగకానిపయిన్
బలుకూర్మిచూపవలయును, మెలఁత; సగంబతఁడుతనదు మే నేగానన్. 67

గీ. చెలువుఁడీసుమంతచూడనిచిన్నెలెల్ల, నింతులకుఁబట్టపగలింటియెండలోన
నిడినదివ్వియ కాద టెయెంచిచూడ, మగనితోనున్నయదిచూవె మగువబ్రతుకు. 68

క. నెలలేనిరేయి; నెత్తా, వులసంగినపువ్వు; మేరువుంబాసినపే
రె; లమినిఁగూరిచినచెడు, చెలికాఁడునులేనిముద్దుచెలివితగాదే. 69

క. మగఁడున్న నన్ని సిరులును, మగువలకున్నట్టిచూవె మగఁడొక్కండే
మగువకును లేఁడో యీ మెఱుఁ, దగుసిరు లెన్నన్ని యున్న దలఁపవి తసుమీ. 70

ఆ. కన్నవారిమీఁదఁ గలతీపి కన్నను; గన్నబిడ్డమీఁదఁ గలుగుతీపి
కన్న; మగనిమీఁదఁ గలతీపి హెచ్చుసూ, క్రాలుగంటులకును నేల తెలుప! 71

సీ. కడుపారఁగన్న చక్కనిముద్దుపిల్లలపైనున్నకూర్మి యేపాఱఁ దోలి
కందోయికిని యెప్పచందానఁగా పాడుతల్లి పైఁగలనెమ్మి తఱిమివైచి
చెమటపట్టిన నెత్తు రిచ్చిందినట్లు కలంగుతండ్రిపైఁగల పేర్మి తలఁగఁ బెట్టి
తోడిసీఁపలఁబోలు తోడిచేడియలపైఁ దనరుమక్కువ యెల్ల దవ్వుచేసి
కన్నవారెంత కలిమిని గలిగియున్న, గర్వమైనను ముట్టక కాఱుకాన
కెవనికో యొకే కెనమయంతి మివులఁ దమిని, మగనికై కాచియెలుఁగ వేమన్న తెలుప! 72

ఆ. కడిఁది కాఱయాచికలిమినిడిగ నాడి, కోనకరిగ నెవనికో యకుమున్న
పుడమి వెలఁది ముద్దుబొట్టియ యెఱుఁగవే, మగనికొఱకు గాదె మన్న తెలుప! 73

గీ. వాలుఁగంటికి నెటువంటివలపుగలదొ, మగనిపై; నట్టిమక్కువ మగువమీఁద
మగనికిని సైతముండును మగల తెలుప! జగమునను మిక్కుటంబగుతగులమిదియె. 74

వ. తండ్రీ! నీవు రులకుం జెప్పవాఁడవుగాని యొరులచేఁ జెప్పించుకొనువాఁడవు గావు
జగంబున నీ వెఱుంగని పాడిలేదు. కావున నన్నుంగూడి విజయసారునితో వెడలనడ
చుట్టొండెనతని మనవీటనిలుపుట్టొండె నీ రెంట నీకుం బోలిన తెఱంగున నొనరింపు''
మనిపల్కి "యయ్యా! కడసారి విన్నపం బొక్కటి విన్నవించెద. నాయెడఁ గనిక
రించి సద్దమైనా లకింపు'' మని యిట్లనియె. 75

ఆ. "ఎవని మీఁదఁ గిక్కహెచ్చునో యతని పా, యమున నాదుతల్లియందు నీకు
వలపు కూర్మి నడ్డువచ్చిన వారిపై, నెట్టులుండు నెక్కొయెంచుకొనుము'' 76

క. అనియిటు వేఁడెదుకొమరితెఁ, గనలుఁ గనుఁగవను నిప్పుకలు గురియంగాఁ
గనుఁగొని కసరుచు నెడయఁడు, తనయుల్ల పుఁ దమ్మినిట్లు తలఁపఁ దొడంగెన్. 77

ఉ. "అక్కట! తండ్రికోరిక లనాఁడి సేయుచుఁ; గోడెగాండ్రకున్
మక్కువమీఱఁ గమ్మలను మాటికి వ్రాయుచుఁ; బాయమింతయున్
జక్కఁగరాకమున్నె నెఱజాణతనంబుల కెల్ల నెల్లయై
మిక్కుటమైన కొందలము మేకొనఁ జేయుదు రాఁడుబొట్టియల్. 78

క. పలు తెఱఁగులఁ బెంచిన గా, దిలి పూఁతు రెపలుకుపెనక తెఱగంబడిదన్
దలిపం డ్రుల దెంపంబుల, కిలుడి యింతంత యును మనల నెయున డినన్. 79

వ. అతనితలపోసి కానకకన్న కూనగానఁ గూఁతు నేమియుఁ జేయమదిఁ గొలుపక విజయసా
రునిసంకెలలునదలించి గవనియవలికి వెడలనడఁచి యయ్యొడయండు చివాలున నోల
గంబువిడిచి యంతిపురికింజనియె, ఈనితోడనతక్కినవారును దమతమయిక్కలకరి
గిరి కళావతియును దలమువప్పినకొంపలంబు డెందంబునఁ గందుకొన నేమియుఁ
దోఁచక తనలోఁదానిట్లు తలపోయందొడంగె, 80

సీ. "పలుమాఱుహజ్జలఁబడి మొఱ్ఱవెట్టిననాలింపఁడాయెగాయనుఁగుఁదండ్రి
గాదిలినిసుఁగనుకనికరమిసుమంతమదినెంచదాయెగామాఱుతల్లి
పట్టిపైనీకింతకట్టల్కతగదనివినిపింపఁగ్రైరిగావిందులెవరు
ఇదిపాడిగాదంచు హేజేబొకండైనఁ దెలుపఁడాయెనుగదా తెగువచేసి
యేమిసేయుదు; నిజ్జారినెట్లుగడతు?, నాదువలపులకాణాచి; నాయనుంగు
చెలిమికాఁడేగబలితంపువలపుటగ్గిఁ, బడికుమారిలియునురులు వెడలకున్నె. 81

సీ. కేలఁజిక్కినయట్టి వేలుప్రమానికంబింటఁగల్గిన తెలుగంటిచెట్టు
కట్టుకంబముజేరినట్టిజేజేగిడ్డి పెంపుచెందినపున్నియంపుఁబండు
మెప్పులీవచ్చినమినుసిగదేవరకంటబడ్డటిబంగారుతొడవు
తినవోరికిక్కిన తెలుగంటిబోనంబు పెట్టెలోఁ బెట్టినపెద్దలిబ్బి
కటకటా! పోయెనాతండ్రికతననింక, నేమిసేయుదు? నెవరు నన్నేలువారు
చెలువువిలుకాఁడుపఱఁగించుకఱకుచుఱుకు,ములుకులకు నెట్టులంసుఱులునిలిపికొందు

క. అనివగలఁబొగులుకూఁతుం, గనుఁగొనియాసవతితల్లికనికర మెడఁవన్
బెనఁగొన్నదానిపగిదిని, జనిచెంతను; బుజ్జగించిచనువుననని యెఁ. 83

సీ. "నిండుజాబిలిఁ గేరుసీనెమ్మొగముతీరుమంచుగప్పినతమ్మిమాడ్కిఁ దనర
బంగారుజిగిమీఱుపడఁతి! నీమెయిసొరువాడినలేఁదీఁగెవలెనుగ్రుక్కఁ
జిరునటాకులకీవిఁజిన్నబుచ్చెదుమోవి బెల్లంబువుంబోలె వెల్లఁబాఱ
మరుతూపుగమివేలుమగువ! నీకనుమీలుపగలింటికలువలపగిదినలర
గరితరో! మాటిమాటికిమరులుకదిలిఁ, బడికడమగానకేటికిఁ నడలెదవమ్మ
నేఁటిరాతిరినిన్నునీసీటుకాని, నొక్కతావునఁ జేర్చెదనూఱడిలుము. 84

ఉ. ఇప్పుడుఁ నీదుతండ్రిమదిఁ నెంతయుఁ గిన్కనుబూనెఁగాక; యో
యొప్పులకుప్ప! నీపడెతునుత్తలముంబొదగన్నసైచునే
గప్పునఁ బిల్చి నీమగనిఁ గూరిమినెక్కొననింటఁ జేర్చి; తా
నొప్పుఁ జూచు డెంబమునఁ గొంపలమంపఁగఁబోకుమింతయున్". 85

గీ. అనిపలికియక్కళావతినంతిపురికిఁ, గొనిచనియొఁగల్లకూరిమికొనలుసాగ
నామెనెనరుగడించిమేనల్లువాని, నెట్టులైననుగేల్వట్టునట్లుచేయ. 85
న. అంత 87
గీ. పట్టపగలింటనెత్తమ్మిపడఁతిమిన్న, నలరువిలుకానిదురవమ్మునలరఁజేసి
నట్టికొలచుట్టుకొననిల్వనలవిగాక, పడియెనఁగ్రుంకెఁబడమటికడలిఁబ్రొద్దు. 88
సీ. పడమటికొండపైనడయాడుతెఱగంటిచెలులుగట్టినతోఁపుచీరలనఁగఁ
ద్రాఁడుతాలుపుపైఁడిమేడపైదాపినబలుకెంపుగుంపులబాజాలనఁగ
నలఁకులన్వ్రాలుగంటులుచల్లులాడెడుపాలుపైనబగ్గుండిపొడులనంగ
సంజకడనాడుమినుసిగసామిమేన, నలరుచిలువలతలలపైవెలయుమాని
కములజిగులననెల్లజగంబునందు, సంజకెంజాయలెంతయుఁజూపవిఱె. 89
క. కలువచెలిదాయశోఁదమ, కొలఁపుందొరదైనపిచ్చుకుంటువెడలుటన్
మొలఁగంపగదనిగూండ్లకుఁ, బులుఁగులుచనెఁగందువులనుబొదిగిటఁజేర్పన్. 90
సీ. మగనివెంటనుబైఁడిమలచుట్టివచ్చెడుచాయమద్దియమేనిచాయయనఁగఁ
బొడమఁబోయెడుపాలకడలిపట్టినుమ్రింగఁగదలివచ్చినతలగామనంగ
నెలరాకకలరిరేనెలఁతమున్నవరించి నట్టిచక్కనినీలిపుట్టమనఁగ
నెత్తమ్మివిందుమున్నీటనుబడఁబైకెఁబొంగువార్వపుటగ్గిపొగలనంగఁ
దెఱవలనుబాసికలఁగెడుతెరువరులను, బాములనుబట్టఁదమతేఁడువచ్చెననుచుఁ
దెలుపవచ్చినతమ్మొదదిమ్మనంగఁ, గ్రమ్మెఁజీఁకటులెల్లజగమ్మునందు. 91
గీ. అనయమునుదన్నుమక్కువదనరబిగ్గఁ, గౌఁగిటనుజేర్చుచెలువుఁడొకలువనాడు
విడిచిచనెననితమ్మిబల్వేతలనొంచె, సైపఁగూడునెయెడబాటుచానలకును. 92
గీ, తమ్మిమలుఁగునన్నుట్టితనదుమగనిఁ, గానకొకజక్కవపులుంగుకలఁతమీఱి
నెమకుచుండెనుగూడునునీళ్లువిడిచి, యౌర ! వలపిట్టిదనితెల్పనలవియగునె! 93
గీ. ఆలజగమువిందుగ్రుంకెడునవనునందుఁ, దనజిగులనెల్లగేస్తులకనువుమీఱ
నొసఁగవారలుతమయిండ్లనునిచిరనఁగ, దివ్వియలుమిక్కుటంబుగనివ్వటిల్లె. 94
సీ. నెలరేలుచెఱలాడునింగియుప్పరిగపైఁగీలుకొల్పినమగఱాలనంగఁ
బుడమితామరమీఁదనడయాడుతటియనుతెలిపిట్టయిడుగ్రుడ్లతెగలనంగ
జగపుజాలునజ్జుజాలారిపైచినచీఁకటివలనొప్పుచిల్లులనఁగ
మునుమాపుకడనాడుముక్కంటిజడనుండిచిందెడుమిన్నేటిచినుకులనఁగఁ
బగలనుపసిండికన్దొరపాగరడంచి1 యిరులనెడునేలనదమునాఁబరగుసలుగు
పూపనెలకోఁలనెత్తవేల్పులాగిఁజల్లు, విరులనంగసరిక్కలువింటఁదనరె. 95

సీ. మలయానిలునెచారికలనొప్పఁ బూబంతి విసరుచాల్ దొరకూర్మి మేనమామ
మిన్నక్రిమ్మరుచలికామెతలువెట్టెడు సామి సెగకంటియొకిమీనిజగిలె కాఁడు
కలుములఁజలకిహర్యుక్రాల్గంటిసైదోడు రతసాలగనికి గారాబుపట్టి
మినుతమ్మికొలఁకున మెలఁగెడురాయంచ బండిరిక్కవెలందివలపుకాఁడు
మంచులకుదొంపానచ్చెకుమన్నెగాఁడు, కలువజవరాలికింగూర్పుచెలిమికాఁడు
చలువకుంపులువెదజల్లుచందురుండు, తొలికడఁజెలంగె వెన్నెలపులుఁగులలర. 96
సీ. పాలమున్నీటిపైఁబవ్వళించినకత్తిసంగాతకానిమైచాయయనఁగ
పరిసినపెలిపమ్మిపరిమిఁడవలరారుజమిలిముక్కాలులగుమియనఁగ
నిల్చుబాబారాతుకుల్చిలిపైనెప్పుగడితంపుఁగటిమొబ్బగమియనంగ
గమపిప్పవొరలజక్కరమిక్కుటంబైనవలపులీనెడునల్లకలువయనఁగ
సోఁకుమూఁకలనడఁచినజోదుతోడు; మొలనుదాల్చిననీలిదువ్వలువయనఁగఁ
జందమునియందఁడనారుకందు మెఱసెఁ, జూచువారలచూడ్కికిసొబగునిగుడ. 97
చ. దొరయనుప్రొద్దుగ్రుంకఁగనెతోరపువేఁకజగంబునేఁచఁగా
తిరులనుప్రాంతఁపేలుహాకఁడేతైలముట్టఁగఁగల్వరాయఁడన్
సిరిమగఁడాతసింగనపిచెచ్చెరనెమ్మొయిదారిపిండుపై
బొరిపొరిఁజల్లునక్కటికపుంజలకంబనఁబొల్చె వెన్నెలల్. 98
వ. ఇట్లెల్లయెడలఁబిండియారఁబోసినట్లు పండువెన్నెలలు గాయుచున్న తఱిమంజుభా
షిణి సారసారెకు నీరికకెత్తు తనకోరికలం దీఱుచుకొననెంచి యయ్యాలిమగల
నెయ్యనెయ్యపు నొకకందువతావునఁజేరిచి యారాచేడియ యూఁదనిబాడకుండ
దిట్టిపలుకుకెట్టులంజుట్టుపట్టులఁ గావలిపెట్టితనయిచ్చంజనియె నంత 99
క. కనఁగనవిరుకొల్వులయికాఱఁగఁ; గొప్పరజాజిమూపునం
దసరఁగఁ; దొట్టుపాటడుగుఁదమ్ములఁగూడఁగ; వేఁకకానిమో
మునఁదనవోముచేప్పిపెతపొందెనురాచకొమార్తె; యాతఁడున్
వనటనుముగ్గియేమియునుబల్కఁగలేకకలంగెనెంతయున్. 100
ఆ. కొంతసనుకనిట్టుకొంచలంబునముగ్గి, యొకరికనులనీటినొకరుతుడిచి
వైచికొనినపిచపవలపునవశవాయి, కొడుకుపలుకుతేనికొఁతుఁగాంచి. 101
ఉ. “ దయ్యముజాలిమాలిననుదవ్వానరించెనటంచుగుండియల్
ప్రయ్యలువాఱునీవిటులవందగనేటికినాదుబొందితా
నెయ్యెడనున్నసేమి? యిసుకక్కడెమ్ముడునటుంచుమనమ్మువిూ

నెయ్యముఁ ద్రెంపికొన్నఁ దెగునే? మగువా! మదులొక్కటైనచోన్. 102

మ. అలరుంబోణిరో! యామడల్ మిగులదవ్వైనన్మదుల్ దవ్వటే?
కలఁతంబొందినఁగూడివచ్చునట వేకర్జంబు సుంతేనియున్;
బలురావం గవమందుఁ బుట్టి చదువుల్ బాగొప్పఁగా నేర్చినన్
వెఱఁదం దిట్టఁదనంబు వీడిననునే నేమందు వాల్గంటిరో! 103

క. ఎడబాటును గూడికయును, బడఁతీ! సతమనుచుఁ దలఁపవలదుల్లనుసం
దడరెడుకూరిమి కొన్నా, ళ్ళెడమైనన్వీడిచిపోవునే? యెలనాగా!" 104

వ. అనియూఅడిలంబలికిన పలుకులకచ్చిలుకలకొలికి యలజడి యొకించుక యడఁచికొ
ని పొరలిపొరలివచ్చుకన్నీరు గ్రుడ్లం గ్రుక్కికొనుచు విజయసారునిందిలకించి యల్ల
నల్లన నిట్లనియె. 105

ఉ. "నావెలలేనిమానికమ! నాకనుగల్వలచందమామ! నా
దేవర! నాయనుంగువలదీవియఁ బెంపొనరించు చెల్మికాఁ
డా! వెతలొందుచున్ బెఱవిలాఁతికి నీవిటులేఁగ నింక నే
నేవగ సైతునీవలపుటింగలపుంబలుకాఁకకక్కటా! 106

చ. కనుఁగవనొక్కసారి నినుఁగాంచినఁ జాలువరాలమూట నా
కొనరినయట్లు సంతసిలుచుండుదు; నీవొకపల్కు చెల్మిమై
ననినను వేల్పుతేని సిరియంతయునబ్బినయట్లుబ్బుచుం
దును; నినుఁబాసియీమొదలితోనెటు నిల్తును జెల్వపుంగనీ! 107

సీ. తమిఁబంట కారుపున్నమనాఁటిరే వెల్గుపాలుపుమీఁఱఁగ్రమోలనిలిచినట్లు
తొలిబాము నందలిబలుపున్నియపువామి యొడలు దాలిచికంటఁబడినయట్లు
విలువమాటయటుండఁ గొలఁదిచెప్పఁటకైనదొరలేనిరతనంబు దొరకినట్లు
కలఁగన్నపేదయక్కఱదీఱ మేల్కని పెనులిబ్బితోడ నేకనినయట్లు
పొందునాయెదసంతోసమునుగరంబు, నిన్నుఁగనుఁగొనినపుడెల్లనీటుకాఁడ!
కటకటా! నీవుదవ్వైన నెటుల నోర్తుఁ, జిలుక దొరరౌతు బలువాఁడిచిలుకుగమికి. 108

చ. వలపను నీటివామిఁబడి బాములనొందుచు నొడ్డుగానక
త్తలపడుచుండ మాలిమివితంబునఁ జెంతకు నేగుదెంచి నీ
బలితపుఱొమ్మునాఁగలము పైనిడి నన్ దరిఁజేర్చియీయిసు
ర్నిలిపిన సామివీవ; యెటు నిన్నెడబాయఁగ నేర్తునక్కటా. 109

చ. చిలుకలుగూయ; రేవెలుఁగుచిమ్మఁగనిప్పులు; కోయిలల్ హాళా
హళియొనరింపఁ; దెమ్మెరలుహావడిసల్ప; మరుండువాఁడిమ

ఒక్కొలుకువిరియంగ; జేసిమినిగొందలమందెడునప్డు నామదిన్
జలువలెసంగఁజేసినసాఁకతివెట్టులవీడుదున్నినున్. 110

సీ. నగవుకాస్తిఁ ముద్దుఁబోలువెన్నెలలచేతఁ వేఁగుచును సైపఁజాలక వెతలఁగుడుచు
పట్టునెడఁగకెమ్మోవిపానకంబు, నిలిపితివి మేనునినుఁబాసినిలువఁగలనె. 111

చ. అలుకజిరానతీమసాబగంతయుఁజూడఁగొనంగఁజాలునీ
చెలువము; పున్నపున్నెలనిసీయనిమాటడుముద్దుమోము; వె
న్నెలనగునీదుచిన్నగవు; నిచ్చలుడెందమునందలంచినే
వలపెటునిల్పుదున్మదనివాఁడిలకోరుల కెట్టులోరుతున్. 112

చ. పదిగలుమన్నశీపాపగుపల్లియకీవుచనంగవంతమైఁ
గనుఁగవత్తిపెట్టుకొనికాచుచునీచనుత్రోవఁ; జప్పుడై
దనుదటనిల్చిసదయనినామదినెంచుచుఁదేటిపాటఁగాం
చుచుగదుపవ్వవోవమదుదూఁకలికెట్టులసైతునక్కటా! 113

సీ. మదికదఁగునీదుతీయనిమాటవిన్న, నీమొగముఁగన్న నెమ్మదినిండుమరులు
గురిసిపాడుదును మేనుశీకడనునిలువ, నలవియేనిన్నుమరువ? నెయ్యంపుసకుఁడ!

చ. ఇదుజూరిఁగ్రమ్మిసీమొగముదించుకకన్పడకుండఁజేసినన్
బదిపదిపాకటనాసెయనిప్రాద్దిఁకఁగ్రుంకకమున్నప్రాఁతలన్
దుదముదిదివ్వెతెమ్మనుమఁదాంపదసేయుదునట్టిదానసె
ప్పుడునునిల్పికొందుమెయిఁబాసినినున్ దొరలేనినెయ్యుఁడా! 115

సీ. ఆడుసెలలైనపోయిగాననఁగిపెనఁగి, కూర్మిమైనెక్కటావునఁగూడియుండి
కొమదలనాడికొనకుండఁగటికదయ్య, మక్కటా! దవ్వగావించెననుఁగుసకుఁడ!

క. సేకిచినసేదతున్నను, గారామారంగనొక్కకైవడిఁగనుచున్
గూడిమిమిఁజఁగఁగౌఁగిటఁ, జేకిచికాపాడినావుచెలికాఁడ; ననున్. 116

సీ. ఎన్నఁడునామీఁదనిసుమంతకినియవు నెనరునఁగనుఁగొందువనదగముల
నెజేఁగినాకోరికలింతలోఁదీర్తువు చెల్లెంద్రవలెఁబెఱచెలులఁగాంతు
వాడితప్పవుజగంబట్టిట్టులైనను విడువవోరిమి నెట్టియెడలనైనఁ
దెలుపైకముచిల్లపెంకగాఁజూతువుమించ నాడవుబలుక్రించునైన
సంచనెఱకొతుగ్రుడ్డులనసమనువిరి, మల్లెపూఁదావులనువెదజల్లినావు
విద్దియులకొజ్జబంతివై వెలసినాఁడ, విట్టినినుఁబాసియెట్లుందు నెమ్మకాఁడ! 117

ఆ. కడిఁదినిమలసదుపుసమితాలుపునకుఁ, బాడమకొక్క వేదకడుపునందుఁ
బుట్టినట్టులైనవిట్టివెట్టులులేక, బ్రతుకవచ్చుఁగాదెదహిందలిర్ప. 119

ఆ. అట్టినొప్పకలిమియా వేలుపుల వేలు, పొసఁగఁడాయెఁ; గోర్కె పొసఁగదాయె
నెవరి వేఁడుదాన; నెటువీడుదానని, న్నలరువిల్తుబారికగ్గమగుచు. 120

సీ. జాజులు వెదజల్లు చరపంబుననుముద్దు పద్దెంబులను గూర్చువార లెవరు ?
వట్టిమ్రాకులు చివుళ్ళెట్టునట్టుగ మంచివలపుపాటలఁ బాడువార లెవరు
వేన వేల్దునెదార్లు వేసచ్చి తాఁకినబవరంబు గావించువార లెవరు ?
పేరోలగంబునఁ బెద్దలందఱు మెచ్చఁ బాడిపలుక్కులనాడువార లెవరు ?
కలికి పదియాఱువన్నె బంగారు మేడ, పైని గూర్చుండి జిలిబిలిపలుకులాడి
యెలమి నాకొడగూర్చువారెవ్వ? రకట?, నీవు మా వీడు వీడిననీటు కాఁడ!" 121

వ. అని పలికి యచ్చెలువ బలితంపుటలజడియుఁ; నలుకయుఁ; దన తలఁపున నలమికొన "నక్కటా! యొకక్కసపుఁ దలిదండ్రులారా! కానకకన్న మక్కువ కూఁతురొక్కతియె కదా యను నక్కటికంబొక్కించుకైనలేక చిక్కులువెట్టుట పాడియే" యని కన్నవారి నెన్నియోవగలఁ దెగనాడుచు "నోయిలువేలుపులారా! మీకుం గేలుసాచి మ్రొక్కెద—మాయయ్యడెందంబునం గ్రందుకొనిన పలుగు తలఁపులఁ దొలఁగించి మాయెడ నాయనకు నేయం బొదవునట్లు చేయరే" యని పలుమాఱు బ్రతిమాలుచు నింతంతనరాని వంతకడలి మునిఁగియున్న యదనున.

చ. కడవలఁ బోసినట్లు కనుగ్రంతల నీళులు జాలువాఱఁగా;
నడుగులు తొట్రిలంగ; మదియంవలిదిట్టఁదనంబు తూలఁగా;
నడలుచు వీడలేనితమి నల్లననీరెలుఁగొప్ప; బల్కెన
వ్వడఁతుక మిన్నఁ గాంచి పడవాలు నిసుంగు కడింది నెంజిలిన్. 123

క. "నెనరేది పయ్యమక్కట!, ననుపవ్వానరించెఁగా నవాతిరో! నిన్నే
మనియుఱడింతు; నెవ్వగ, మనకిద్దఱకొక్కరూపె మది దలపోయన్. 124

క. నామానికములమూటా!, నా మెయిగందంపుఁబూఁతె? నాపూబంతీ!
నామదినిలుచు వేలుప!, యేమాదిరినిన్నుఁ బాసియేగుదు నయయో! 125

గీ. మొగపుటామునఁ జిక్కిడి మొగమునందు; నలఁతినగవను వెన్నెలపొలయఁ జేసి;
కలికిరా సిరికరణి నాకడను నిలిచి, యెవరు గలిగింత్రు కందోయి కెలమి నింక. 126

ఉ. ఈ నిసదువ్వి చందమున నెక్కడ వచ్చు నొమారు తల్లియం
చూనినబీతు నన్మొగులనూర్చుచు నీవును; జెల్లు నీతుచే
నేనువడంకు చొందురులనిండు కవుంగిళులన్మలంగుచున్
జానరొ! నాఁడు పూఁబొదను జల్పిననీవగ ముంచెనకాచమిన్. 127

ఉ. [illegible]వేలు[illegible]లెను నెవ్వగలందొరఁగించి ప్రేముడిన్
[illegible]నాళులనుబొల్పగనేగను ; మీఁద నెవ్వరిం
[illegible]వేఁడుదును ; గ్రన్ననని న్నెడబాసియక్కటా !
[illegible]వాఁచెనిఁకనింతిరో ! మిన్నులువడ్డచోటికిన్. 128

ఆ. [illegible]ములేలు[illegible]మెగప్ర రాయనికంటె, నీవె నాదు కంటి కెక్కుడనుచు
[illegible]కినట్టి[illegible]బలుకిప్డు, మగువ! నన్నుముంచె మరులుకడలి. 129

సీ. [illegible]యెడఁదలొక్క, కైవడి నొనర్చి మెలఁగెదుక లిమి మనసు
[illegible]యెచే సెవ్వతొంటి, బాములందేరి నేస్తంబుఁ బాపినావ్యె. 130

ఉ. [illegible]మొగము కైవడినందునటంచు నెందఱో
తెలు[illegible] ; నెన్నఁడును దిన్నఁగఁగాంచియెఱుంగ ; నిప్పుడో
[illegible]! యక్కలువచేడియ వేడుక కానిఁజూడఁగా
[illegible]నేమికనఁబొల్పఁజేయునో ? యయ్యయయ్యయో !" 131

క. [illegible] "[illegible]! , విను" మనిమఱియిట్టులనియె "వెరవేకికినే
[illegible]నైతు[illegible]. [illegible]నెనాయెడంపకలవరపడెదున్. 132

ఉ. [illegible]! కావ్యప్రౌఢ ; [illegible]బాయము చూడఁగలేఁత ; కొండలం
[illegible]మాటలం[illegible]యనుంగుఁజెలుల్ హుళిక్కి ; నీ
[illegible]నెవ్వరునుండగువారసున్న ; యే
[illegible]వైపలిరో ! విరివిల్తుదాడికిన్. 133

ఉ. [illegible]తేనియలఁ ద్రావెడుతుమ్మెదకొమ్మవోలె నా
[illegible]కడు నెమ్మనివా తెలనానునింతలోఁ
[illegible]లకోరువలేక ద్రుక్కెడి
[illegible]యిప్పుడు నన్నెడబాసియక్కటా ! 134

సీ. [illegible]దాల్చిపరుగు, వాఱుచున్నది మాదుముప్పరమునందు
[illegible]డెరెండుజాలు, నిలువరాదిట నేనొక్కనిముసమైన. 135

ఆ. [illegible]జాణమనమీఁద, నలుకపూనియున్న యద్ది ; యొకింత
[illegible]నిచటనేనున్న సుద్దిఁదాఁ, జెప్పెనేనిపుట్టు సేగిగాన. 136

క. [illegible]నన్నుఁబంపుము, వెలదీ ! యుజ్జయినియనెడుపీటికిఁజనెదన్
[illegible]విదువ్రము, తలఁపుమునను ఁజల్లనైనతటినుల్లమునన్. 137

ఉ. [illegible]బోకు ; మెడనుత్తలమందఁగఁబోకు ; కల్వలం
[illegible]బోకు ; [illegible]లన్

సారెసుఁగల్వరింపకుముచానరో! నన్గని ; మాయుతల్లితో
వేరముపెంపఁబోకు వెరవేఁకిఁగుమారిలఁబోకుమింతయున్. 138

గీ. ఏఁడుకినిసినమాయుమాటాడకోర్మి, సైచియాతఁడుచెప్పినచందమునను
మెలఁగుచుండుమునీసరిమెలఁతలందు, బేసువడయుమునీవారువేడ్కనొంద 139

గీ. ఇదియెతుదిచూపుగానవేఁడెదనొకండు, పడఁతిరో! నిన్నునమ్మినబంటొకండు
దవ్వులందున్నవాఁడనితలఁచిసుంత, నెనరునిలుపుమునామీఁదననయమెదను." 140

వ. అనిఁగళావతి తన కలఁతె వెలివిరియకుండ మదిం గుదురుపఱిచికొని విజయసారుని
కన్నీరు తన పయ్యెదచెఱంగునం దుడుచుచుఁ బొదిగిటం జేర్చి యిట్లనియె. 141

క. ఇదియేతుదిచూపనినుడి, వెదవేల? యనుంగుసకుఁడ! వెరవారసిచే
తదనీదుచెంగటికినె, మ్మదిఁదీఱని నెగులుచేఁగుమారిలకుసుమీ. 142

ఆ. తండ్రికన్నసవతితల్లికన్నప్పినే, నెట్టులైనవత్తునెమ్మెకాఁడ!
యంతదనుకనీవువంతనుదిగఁద్రావి, కనులుమూసికొనుచుఁగడపఁగదవె. 143

సీ. ఎప్పుడునీరాకకెదురుచూచుచునుండుకనుఁగవవేఱొండుగాంచదనుము
సారెసారెకునీదుపేరువల్కుచునుండునోరుమఱెద్దియునుడువదనుము
వేడుకనీకెతల్ వినుచుండుజానుగులెట్టిసుద్దులనాలకింపవనుము
అనయంబునీకుజోహారొనర్చుసిరంబుమున్కొంటికైననుమ్రొక్కదనుము
నిన్నుఁగొండాడునానాల్క సేలనెట్టి, యబ్బురముఁగన్నఁగొనియాడదనుము; నిన్నుఁ
దవిలియెడందదేనిపైఁదవులదనుము, వలపుసంద్రంపుఱేడ! నాచెలిమికాఁడ! 144

ఆ. కోడెకాఁడ! నమ్ముగొనబైననామేను, నీదుసొమ్ముసుమ్మునిక్కువమ్మ
ఎచటనున్ననేమి? యీకొమ్మనీముద్దు, గుమ్మగాఁదలంచుకొమ్మమదిని." 145

వ. అని పలువితముల వలపుదొలఁకు ముద్దుపలుకులువలికి తన చివురుఁగేలంగ్రాలురతనా
లు చెక్కిన చక్కని బంగరుటుంగరంబుఁదీసి యది తనతల్లి మేరమీఱినగారామున
నొసఁగెనని నుడువుచు నాతనివ్రేలం దొడిగి యిట్లనియె. 146

క. "ననుఁజూచినట్టులీబటు, వునుజూడుము; దీనివిడువఁబోకుమునీబొం
దినిగలిగియుండనుసుఱు" ని, కనుఁగవనీర్గారనతనిఁగడువేఁడికొనెన్. 147

గీ. అందులకునీయకొనియతండామెమెడను, వైచెఁదనకుత్తికనఁగ్రాలుబన్నసరము
"విడకతనయెడఁగలుగుప్రేముడికిఁదగిన, యంగమచ్చంబుగాఁదాల్పుమా"యటంచు.

గీ. పిదపవారొండొరులమీఁదఁబొదలుకూర్మి, బ్రదికియున్నంతదనుకనువదలకుండఁ
జెట్టకలనేనిమదిఁదలపెట్టుకొనక, యుండనొట్టిడుకొనిరివారొకరొకరె. 149

వ. అంతఁ గళావతి చెలువునకు విలువగల పలువగలనగలును; లెక్కలేనిరొక్కంబును

[illegible] తనికి వేలుగలిగింప నెల్ల వేలుపులకుం గడుబత్తి గడిగిలొల్పనరించి మతి
యు [illegible]. 150

[illegible] నేఁ గౌఁజికి నక్కవ చక్కనసామి హాళిని
[illegible] నెంతయు విన్నదనంబు నొందునన్
[illegible] పుష్పములు [illegible] కొని ముద్దొసంగి; పెం
[illegible] యంతయు మాన్పఁ బోకు నేస్తుఁడా! 151

[illegible] నేను మెల్ల [illegible] మిత్ర, దాసు పేరజాబు వ్రాసి యనుపు"
[illegible] వేస్క, కాని నెట్టు లెట్టొ కలికిమిన్న. 152

[illegible] పుట్టము, వడువ్రనమది తపెం బడంగఁ బరిదొరబిడ్డం
[illegible] బెడఁ బోయ లేక వలవంత మెయిన్. 153

[illegible] పల్కినకంటె, మగఁడు చనిన మిగుల నొగిలి మగువ
[illegible] కాల్పలై పోఁ జంగ, సొమ్మసిల్లి తొడికొమ్మ లెల్ల. 154

[illegible] "చెలి కాంత! యక్కటా! పోతె నేఁడు నాదు పొందుఁ బాసి?
[illegible] రేల, పగిది నుండు" నసుచుఁ బొగిలి పొగిలి. 155

[illegible] కటిక చీఁకటులు గ్రమ్మఁ
[illegible] సిపగిలి డెందము వకావకలు గాఁగ
[illegible] జెవుల్ చెప్ప [illegible]
[illegible] తెంచి గుండె జల్లనికలంగ
[illegible] గళవళించు, విను విజీగి విూఁదఁ బడ్డట్టు విన్నఁబోవు
[illegible] వెడఁగు పగిది, మగువమదితూలి మిక్కుటంబుగ [illegible]. 156

[illegible]; మేఁ, [illegible] నములు; బరవసము; తేజ; [illegible] దనంబున్; 175
[illegible] తెలని [illegible] ళవళమంగన్.

[illegible] సొడలు బడలవడి [illegible]
[illegible] డిందిమూరులనుకపెలిన్. 158

[illegible] ముక్కంటికంటిమంటను మంటఁగలియని నాఁటి తుంటవిలు
[illegible] తనమక్కువకాని చక్కందనంబను
[illegible] డెంపంబును మందలించుకొనంజాలక జేలయై లోఁగి
[illegible] మిన్నుమన్నుగనరాని వెరవేఁకి సోఁకి కటటొ
[illegible] కటిక చీఁకటిందవిలి; కన్ను నుగన్ను నుగన
[illegible]; [illegible]; [illegible]; [illegible]; [illegible]

డిగఁడి; గమ్మనివలచు చొక్కమ్మగు కమ్మతావులు వెదజల్లు తమ్మికేసరంపుఁబొడిమినిగ్గోడి గఁబొదుము నిదురవాలుకనుంగవం గాఱు బుడిబుడిక్రొవ్వేఁడి కన్నీరు సుద్దంపుఁ జెక్కుటద్దంబులం జాలువాఱఁ; బున్నమనాఁటి వెన్నెల కెనవిన్నంబుచ్చు తిన్నని నెమ్మొగమ్ముదమ్మి వెలవెలవాఱ; జిందంబులకందంబును బొందుపఱుచు చిన్నారికుత్తుకం గ్రాలుముత్తెపుసరాలు వెరవేఁకికాఁకలంజిటిలి పొడిపొడియై పుడమింగూర; వెలలేనిరతనాల దాపిన మెఱుంగుహొరంగుబంగారు సింగారంపుఁ దొడవులు విటతాటంబుగామాఱ; వేలుపుఱాఱాజ గాజిగులం దెగడుసొగసు క్రొవ్వెదసడలి నెత్తావులు గ్రుమ్మరించు క్రొత్తవిరిదండలు మెండుగజాఱ; విదియచందురునందంబును గ్రిందుపఱుచు పొన్నతీనెన్నొసటం బొంకంబుగ నిడిన జింకపొక్కిలిచుక్క మిక్కుటంబగు చెమరునఁ బదనెక్కి నెమ్మొగమ్మునఁ గ్రమ్మిపాఱఁ; బగడంబులతో జగడంబులాడు బిగివీఱుచిగురుమోవి బెట్టిదంబగు నిట్టూర్పుక్రొవ్వేఁడికాఁకలకుంగుసుగంది తెల్లు విరితేఱంగున వెల్లఁబాఱ; నెదచెదరి బెదరిబెదరి చూచుచుఁ; గళవళించుచు; గడగడవడఁకుచు; వసురుసురనుచుఁ "గటకటా! తుంటవిలుదొరా! నీకంటికిం బేలగింజయుం బెద్దదియయ్యెనే? చేటుపాటెఱుంగక నాబోంటిబోటులమాటిమాటికింబలుఁ పాటులువెట్టి యేమికట్టుకొనియెదవు? కన్నియలసురుసురన్న నక్కలికట్టికుడుపక మదినుదిఁ బోదుసుమీ. నీవునాఁడుతోడునం బుట్టినవాఁడవే కొంచెము నీక్రించుఁదనంబు నడంచి మంచితెరువున్నట్టి మాయట్టివాలుగంటులపైఁ గంటువిడిచి కనికరంబును బూనవే" యనిపలుకుచు; లేచితలయూఁచి; నలునలఁకులు నెఱకించి; తేఁకువఁద్రోచి; గాటంపుఁదమిఁదవనీటు కాని నీటులు మాటలు పాటలుకూటములు సయ్యాటలు తెలివితేటలు మాటిమాటికి డెందంబునం దలపోసికుందుచుఁ; జెఱకర్జమ్ములురోసి; సిరికొమరుండు విరివిగంగురియించు విరిచిలుకుగము లోడెల్లంగాడినందాలిమిమాలి; యంచదూఁదియనించిన నునుబానుపున నెయ్యానఁ ద్రావాలి; వలపు వెత్తింబడుటంజేసి తెలివితూలి; యంతవదనసంగడికాఁ డెట్టయెదుటనిలిచినట్లు పొడకట్టినం బట్టరాని కట్టాసంగట్టువడి గుట్టువిడిచి తుట్టతుదకుఁ "గట్టా! నాపెట్టుచెట్టా! నారతనాలకొట్టా! నాపున్నెముల తిట్టా! రాసింగపుఁదలకట్టా! కట్టిఁడిమెఁగంబులు కొట్టుమిట్టాడు నట్టడవులనెట్టి జెట్టిదపుటిక్కట్టుల కునికిపట్టయితివోగదా. నిన్నువీడినది మొదలు క్రొన్ననవిలుకాఁడు కన్నులనెఱ్ఱఁజేయుచుఁ గఱుకువిరిములుకులంజిమ్మి నెమ్మేని సొమ్మసిల్లం జేయుచున్నవాఁడు. వారువపుటగ్గితోడంబుట్టిన సిరితోఁబుట్టువు బిట్టుగనుడుకు వెన్నెలలుగాయ; జముకడంబొడమి చెడుగువినవారుల కోరంబుగా నోరందూఱియు నణుగక గోరంపువిసంబును వెసలం గ్రక్కుచు వెలువడిన కరువలి

కుఱ్ఱందు గడితంపు వేఁడిగాడ్పుల మేదీవియ బడలఁజేయ; విరిగుత్తుల తేనియ లాప్రో వంగ్రోలి మత్తుగొని తుమ్మెదదిమ్ము ఝుమ్ముఝుమ్మని రొదసేయఁ; గమ్మని క్రొమ్మావిచివు రుల మేసంబు లాసంగాసంబుగాఁగొని గండుంగోయిలపిండు గుండెలు జల్లుమనఁ జెవులు చిల్లులువడంగూయ; నెక్కొనియు సమైన నసుఖులు నిలుపఁజాలకున్న దాన గ్రక్కునవచ్చి మక్కువమీఱఁ గౌఁగిటం జేరిచి ప్రక్కటవీడియంబిడి చెక్కులుము ద్దాడి చక్కనికేల్దమ్మి నొక్కసారి నెమ్మేనినిమిరి వెన్నెలలకున్న దమ్ములువోని చి న్నినవ్వుల నెలయఁజేసి నా డెందంపు వెన్నెలపులుంగునకుఁ దనివితీఱ నా మెతలా సంగి; పంచదారపలుకులంజిలుకు తీయని పలుకుల నొకపరిం బలికి నా వీనులకు విం దుగావించి యీవలకాఁకలఁబోకార్చి సాఁకవే" యనికేల్మోడ్చి మ్రొక్కుచు! బయలు కౌఁగిలించుచుఁ; బలుకరించుచుఁ; గన్నీరునించుచుఁ; గలువరించుచునుండి కొంత వడికిఁ దెలివి తెచ్చుకొని తలిరులకోకీసురతాణి గరువంపుఁగఱదులు మెచ్చుచుఁ; ద నలోఁదా నెచ్చుకొనుచు నిట్లుతలపోయందొడంగె.

సీ. "కలుగునా? యొకసారికనులపండువుగాఁగనఁగ కానిముద్దునెమ్మొగముఁగనఁగ
నబ్బునా? యొకసారియలుకలెత్తులుగ్రుచ్చి చెలువుని మేనఁగైసేయనా కు
దొరకునా? యొకటముద్దులుమూటగట్టెడు చెలికానిజిలిబిలిపలుకువినఁగఁ
జిక్కునా? యొకతూరిమక్కువదీఱంగమగనిఁగౌఁగిటఁజేర్చిమనెడు నొసమి
యొదవునా? యెన్నఁడైననాయుల్లమతని, యుల్లమునఁజేర్చిసంతోసముట్టిపడఁగఁ
గందువలనాడికొనునట్టికలిమి! యకట! యేటియావలిగిలిగింతలెంచిచూడ. 160

ఉ. చేరలఁగొల్వఁగాఁదగినచిన్నికనుంగవ; తుంటవిల్తుసిం
గారపుఁగొల్వుకూటమునఁగ్రాలెడుసింగపుగద్దెఱొమ్ము; బం
గారుమెఱుంగులీనుమెయి; కల్వలరాయనిఁగేరుమోమునో
య్యారము; నామదిందవిలియచ్చుననెత్తినయట్టులొప్పెడున్. 161

సీ. కలువసంగడికానిచెలువుమీఱెడువాని మోమునఁగదియించుమోము మోము
పగడాలడాలుపైఁబగఁబూనఁదగువాని మోవినిముద్దాడుమోవి మోవి
కెంపమ్మిచందమ్ముఁగ్రిందుచేసెడువాని కేలునఁగీలించుకేలు కేలు
కరఁగినబంగారుకరణి నొప్పెడువాని మేనిఁగౌఁగిటఁజేర్చుమేను మేను
మల్లెపూలతావిమాదిసెసలను, నలమికొనినవానియసముమిగుల
ముద్దుదొలుకఁబొగడువిద్దియవిద్దియ, వానిఁగలసిబ్రతుకుబ్రతుకెబ్రతుకు. 162

ఉ. చక్కఁదనంబుమిక్కుటపుజాణతనంబునుగల్గి; రూపునన్
జక్కనివిల్తుఁజేరునెకసక్కెములాడెడువన్నెకాఁడయో

దక్కెనె నాకునింక నకటా! కొఱనోములు నోమినట్టినే 163
నెక్కడ! వానిఁగాంచుట దియెక్కడ? నంతటికల్మియబ్బునే, 163

గీ. కన్నులనుకల్వపూవులకలిమియడఁగ, నెలమియనియెడు వెన్నెలపులుఁగుడస్సె
నిరులు డెందంపుఁబసిఁడియుప్పరిగఁగ్రమ్మె, నెలనుబోలిన నాముద్దుచెలువుఁడరుగ. 164

క. తొలిబాములనే నెవ్వరి, కలయికలం జెఱచినానొ కావున నాకి
ష్టలవడియెను నీబలితపు, వలకాఁకయిఁకెట్లు సైపనచ్చునయయో! 165

క. సిరముంబాసిన వెండ్రుక, పరుసున! దారంబులేని బంగారపుబొం
గరమువలెఁ; జెట్టువిడిచిన, మఱుతత్తడిపగిది నాదుమనుగడయయ్యెన్". 166

వ. అనిపలువగలం బొగులుచు సింగారంపుఁదోఁటకుం జని. 167

సీ. "ఇదిగదా దొరబిడ్డఁడింపుమీఱఁగ వీణెవీటి మెప్పించిన మేటిచోటు
ఇదిగదా నన్నుకాఁడెలమి మై నెలుఁగెత్తి పాటలుపాడిన మేటిచోటు
ఇదిగదా వగకాఁడు మదిగరంగఁగ ముద్దుమాటలనాడిన మేటిచోటు
ఇదిగదా నీటుకాఁడెనలేని కూర్మి సయ్యాటలనాడిన మేటిచోటు"
అనుచుఁబొదపొదపరికించు; నటమటించుఁ! గంటఁబడ్డట్టిచెట్టులఁ గట్టనడుగుఁ
దాతగీఁతనువలపోసి తలఁకుచెందు, వలపుదొరదాడికోడియవ్వన్నెలాఁడి. 168

వ. ఇట్లంతకంతకు హెచ్చు మరుచిచ్చునకుఁ దాళఁజాలక వలరాయనిం దలంచి జో
హారు నొనర్చుచు నిట్లనియె. 169

మ. "సిరిపూఁబోణికిఁ బుట్టియెల్లజగముల్ చీకాకుగావింపఁజా
ల్విరివిల్లొక్కటి కేలఁబట్టికినుకన్ వేసైఱఁగోవాళ్లఁగ్రొ
వ్విరిబోండ్లంగలయంగఁగూర్చు దొరవీవే కావె; నాపట్టునన్
మరుఁడా! వేఁడిమిచూపనాయమగునా? మానంగదే మ్రొక్కెదన్. 170

క. నలువ మొదల్గాఁగల వే, ల్పులనందఱ గెలిచినట్టి ప్రోడవు నీక
ట్టులుకకు వాల్గంటులనం, బులు పరకలు; నెనరుచూపి ప్రోవవె మరుఁడా 171

సీ. కనులెఱ్ఱఁజేసెదు గడితంపు వెల్లువపోటుగన్పడకుండ నాటుచిలుక
చెట్టులఁజిగిరింపఁజేసెదు పడవాలు విన్నంటినడయాడు వింత తేరు
ముక్కలైనను మొల్చుచక్కనియించువిల్ ముట్టకుండఁగ మ్రోగునట్టినారి
కొదుకకెప్పుడు పండ్లుగొలుకు పుల్గుహుమాయి నీటజాడలుదీయ నేర్చు పడగ
గలిగి పాలయల్కనలిగిన చెలులమగల, నొక్కటిగఁగూర్పఁజాలిన యొప్పిదంబు
నీకె కాక మఱెవరికి నేర్పుగలదు, వలపులకు ఱేఁడ! కమ్మవిల్లలదునీఁడ!" 172

వ. అని మంచినుడుల నించువిలుతు మందలించియుఁ గొంచియమైన నలకాంత తొలఁగ
మిక్కిఁ గలఁతనొందుచు మఱియునిట్లనియె. 173

గీ. తుంటవిలుకాఁడ! ముక్కంటికంటిమంటఁ, గాలియునుముత్తిగనలేక గాలివగుచుఁ;
గంటఁబడకుండ నేచుచునుంటివకట! తొయ్యలులుమున్ను సలిపిన దోసమునను 174

ఆ. కానఁబుట్టి గానఁ గాల్చు కార్చిచ్చుకై, వడి నెడంపఁబోడమి రయిఁదఁగాల్చు
చుంటివిదియొకాదెతుంటరి! తడిప్రాతఁ, గుతిక మెల్లమెల్లఁ గోయుటనఁగ. 175

గీ. కడలివార్వపుఁగిత్తికై పడినిలిమ, లల్లుకినుకనుసగ్గి నీయందయడరు
నట్టుకాదేనిబుగ్గియైనట్టినీవు, వేఁడియాకెట్లుమముబోఁటి వెలఁదుకలకు. 176

క. బలుకనికరపుంగనులై, వెలసిన వెన్నునకుఁ గలిమి వెలఁదుకకెటులం
గలిగితివి వేల్పుటోరెము, గలిగిన పాల్కడలి విసము గలిగినపగిదిన్. 177

వ. అనిపలికి రిక్కలతెరువున మిక్కుటపు టుడుకు వెన్నెలలు గాయు చుక్కలదొరం
గాంచి యా చక్కెరబొమ్మ యిట్లనియె. 178

సీ. "పాలమున్నీటికిఁబట్టవి; కలిమిపూఁబోఁడికిఁ గూర్చుసైదోడవల్ల
కవ్వడిసంగాతకానికిమఱఁదివిసట్టుశిత్తడిజోదునకునునగవు
దక్కనికన్నులతెమిఁదీర్చువిందవు వేలుపులకువిందు వెట్టుదొరవు
మాను పెక్కింపుసామికి మేనమామవు; జగముచుట్టమునకుసంగడీఁడ
విట్టినీవక్కటక్కటా! యించుకైన, మంచియనునదిలేక క్రొమ్మించుబోండ్ల
సారెసారెకుఁబలువలచందమునను, గొందలము వెట్టుటందమా? చందమామ! 179

క. చెలియలిగీమునఁడనరిన, కలిమి నెకడ తేర్చి నావుకటకట! పెఱలా
చెలులనిననీకు నెనరెదఁ, గలుగు నెనినుగాముమ్రింగకలువల ఱేఁడా! 180

గీ. కందు పేరింటిచేదునీకడుపునిండి, వెన్నెలలుచిమ్మచుందువు వెలికినీవు
కుత్తికవిసంబుమున్నల్కకొనుగండ, చక్కెరయుఁ గాదెకఱటికిఁజందురుండ!

సీ. కడలిహుమాయియింగలపు వేండ్రమునకు నెత్తురుపొత్తయి నెగడినావు
ముజ్జగంబులునొక్కమొగినీఱుగావించువిసముతోడనుగూడ వెలసినావు
తిగకొట్టికలనూడు మొగపుఁదామరనున్న నిప్పుకన్నొంతలనొప్పినావు
వెండికుబ్బలిసామిబండగల్లుగనుండి చిలువయొడ్డుప్పల వేఁడిచెందినావు
తొలుతనుండియుఁ బలువల చెలిమిఁబెంపుఁ, గనిననీకెక్కడిదిమంచితనము; చెలుల
నెనరుదిగనాడియుడుకువెన్నెలఁబఱపి, పిలుగులను బెట్టుచుందేదు కలువఱేఁడ!

సీ. తమిఁబట్టివిడిచినతలగామెఱుంగునీబొందివిసంబొ? వేల్పులకుబువ్వ?
వాఁడినతమ్ముపూఁబోఁడిమెఱుంగునీచాయ గాటపుఁజిచ్చొ? చల్లనిదియొ?

జలకమై పాటుజూచిలితా తెలుంగునీకై వాఁడియో? యోక్త్ర మెలిగెననమో?
కవవీడినందు జక్కవపుల్గు తెలుఁగునీకర్జంబుదురుసా? సుగంధమా లేకా?
కలికిగోల్పడ్డనీయొజ్జగా తెలుంగు, నీపుతులుఁ వవా? కుగుడివో? నిక్కువము;
గటకటా! నీదుగుట్టైలుంగనికతమున, నెవ్వరును నిన్ను బూచిగా నెంచరిట్లు " 153

గీ. అను చుఁగలువలదొరనాడియలరుబోఁడి, వేంప్రేమను జూపిమాటికి పిలుచున్న
కమ్మతెమ్మెరఁబోడగనిగడితముగను, దిట్టఁదొడఁగెనుమదినల్కపట్టలేక. 154

గీ. " నిన్ను విసదార్లుమింగఁగనిలువలేక, పాటివిసదార్ల పేరునఁబరగుచున్న
నీయతాల్పులఁజతిమెదునీవు సొక్కి, బల్లిదుండవె యోకరుణలినిసుంత! 155

గీ. వలపుగుబ్బలిచిగురారాయినుండి, వెడలి పెతరులయొకిమీనివీట మెలఁగి
నట్టితులువవు చెలులపైనలుకచూప, వెనుకదీయుదు వేనీవుపీన మైన ". 156

వ. అని గాలిందూలనాడి చిలుకలుకోయిలలు మొదలుగుపలుగు పులుఁగులఁ బిలుచుచుట్టి
నిరెను. 157

క. లలి నేను బెంపఁజేరిగితి, నలఁచుట నాయంబె నన్నె; యక్కట! హా హా
చిలుకా! చదివించినయో, జ్జి కేనంకలను బెట్టు చందముననిసీ. 188

గీ. అరయనామని తోఁడు నెయ్యమున నీకు, సిరులొసంగుట క్రొమ్మావిచిగురులాగిని
మెక్కుటసఁగాని మము బోటి మెలఁతుకలకు, సిలుగులిడుటకుఁగాదు కోయిలపులుంగ!

క. తాటోటుమరునియానతి, బోటులనలయింపఁదగునె బూనుట మేలా?
యేటికి మొఱ సెమసిగ్గటి, మాటికి బూఁదే నెంద్రావిమత్తిలితేఁటి! " 190

గీ. అనుచుఁదెగడుచునున్నయయ్యవసరంబు, మంజుభాషిణిచనుదెంచి మగువకెన్ను
చలువకర్జమ్ములొనరించి చాలఁగూర్మి, గలుగుదాని తెలుంగునఁబలికె నిట్లు. 191

గీ. " తలఁపునందు పూర్తి మెలఁగునువల తోఁడు, చదలునందలియను చందమామ
కంటఁబడఁడు చలువగాలి దేవలోకప్పు, డెట్టు పికివలన నెగ్గు పుట్టు. 192

గీ. నీదుకంటఁబడిననిలుచునేసికిపట్టి, పనగలోతు నీటఁబడును గాక
నీ మపలుకు వినినిలుచునే రాచిల్క, తోఁకఁద్రెంచుకొనుచుఁబోలఁగుఁగాక ". 193

వ. అనిపలు తెలుంగుల నెచ్చరించుచునయ్యింతి నంతిపురికిం దోడుకొని చనియెనంత. 194

సీ. తిగవేసములసామి తేరిద్రోవలను గెల్పుడాకొల్పుమగతాలదవిణాయనఁగ
జీఁకటీయను చెట్టు చిగురులు మెక్కి జేజేహత్తియెత్తినచేయియనఁగ
గలువలసూడు తేర్గడపెడుదొరతలనసరుము త్రెంపుబొమ్మిడికమనఁగ
జక్కవకనమిఁజక్కెరవిలుకాఁడు చిలికినక్రొంబూవ్రెపిలుకనఁగ

దేనియలుద్రావితుమ్మెదదిమ్ముసొక్క, విరవిజిగులనుదనరుదివ్వియలుసుక్క
మింటవెన్నెలవెలఁదిసెమ్మెనుచిక్క, వేఁలిగఁదొలికడమలమీఁదవేఁగుచుక్క

ఉ. పాయపుటాల్మగల్ వెఱసుపాటున నొండొరుఁ గౌఁగిలించియా
హాయిదెతెల్లవారెననిహాళినిఁజూడఁగఁజాగిరెంతయున్;
దీయనివింటిదంటదొనదించెనుదూపులఁ; నంతఁగొక్కరో
కోయనికాలివాల్పులుఁగుకూటువగూసె; సురింగఁజీఁకటుల్.

చ. తనగడితంపుబాజులనుద్రాళులఁజీఁకటిసంభ్రమందుము
న్గినమెయిదారికూటువనునెమ్మిమెయిన్ఁబయికెత్తవచ్చినా
గనుబాడిచెన్ బొటుక్కననుగల్వలసూడొగిఁదూర్పుగట్టుమీఁ
దనువాలిచక్కియన్వెలఁదితాల్చినకుంకుముచుక్కయోయనన్.

చ. చిలువలపేరుకుత్తికను; జేతులమువ్వనవాలుఁబున్కయున్:
నెలయునువేల్పుజాలుఁదల; నెన్నొసటంబలుకిత్తికన్నుఁ; బు
వ్వులుదొరబూదినై: మొలనువింగడపుంజెనుదువ్వితోలునున్
వెలయఁగముజ్జగంబులనుబ్రోచినిసాఁకెడుమేటిదయ్యమా;

సుగంధివృత్తము.

వేఁడివేల్పుముద్దుబిడ్డవెక్కసంపుటల్కమై
వాఁడిచూపసైఁపలేకబాసవాల్ నిసుంగునిన్
వేఁడగోడుచూడలేకవేడబంబుమీఱఁజ
క్కాఁడిచాలమేలుగూర్చికాచినట్టివేలుపా!

మాలినీవృత్తము.

కొలఁకనడఁచుప్రోడా! కొండపీడేలుఱేఁడా!
చిలువనగలవాఁడా! సేగిసంద్రంపుటోడా!
బలుగొనములతిట్టా! వాసిగన్నట్టిదిట్టా!
కలుములొసఁగువేల్పా! గట్టురావింటితాల్పా!

గద్యము. ఇది శ్రీమదాపస్తంబసూత్రకౌశికసగోత్రపవిత్ర జయంతికుల కలశార్ణవ కైరవమిత్త్ర భావనారాయణపౌత్త్ర రామనార్యపుత్త్ర వేంకమాంబాగర్భశు క్తాఫల శ్రీమదాకుండి వ్యాసమూర్తి దేశికపదసేవాపరాయణ భావనారాయణ ప్ర ణీతంబయిన కళావతీపరిణయంబను [illegible] ప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీభీవ [illegible] మస్తు.